# విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

గురువారం 7, నవంబరు 2024 | 8 పేజీలు


## వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

**విశాలాంధ్ర:-కడప:** ప్రాంతీయ వైద్య మరియు ఆరోగ్య శాఖ కడప రీజినల్ డైరెక్టర్ గా వచ్చిన డాక్టర్ బి. రామగిడ్డయ్య ను కలిసిన కడప జిల్లా అధ్యక్షులు బి. శ్రీనివాసులు, కర్నూలు జిల్లా అధ్యక్షులు సి. ఎచ్. వెంగల్ రెడ్డి, రాష్ట్ర సహా అధ్యక్షులు వి దస్తగిరి రెడ్డి కలిసి శుభాకాంక్షలు చెప్పారు. ఉద్యోగ సమస్యలు నర్సింగ్ సూపరిండెంట్, ఫార్మసిస్ట్, మరియు అన్ని పదోన్నతులు త్వరగా ఇవ్వాలని కోరగా ఆర్ డి త్వరగా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు, బాల పుల్లయ్య,,నిత్య పూజయ్య,సిటీ అధ్యక్షులు చిన్నయ్య, , పద్మనాభం రామ సుబ్బారెడ్డి, ఖాస న్న ,జిల్లా మహిళా నాయకులు గౌరీ, జ్యోతి, పద్మజీ, వెంకట లక్ష్మి, ప్రమీల రాణి, కుస్మ కుమారి, లలిత, కర్నూలు ఫార్మసీ అసోసియేషన్ నాయకులు, కలిసి శు భాకాంక్షలు తెలియజేసారు.

# 'అపార్'కు ఆపసోపాలు..!

**- తప్పుల తడకగా విద్యార్థుల ఆధార్ వివరాలు- తల్లిదండ్రులకు తప్పని అవస్థలు**
**-జనన ధృవీకరణ పత్రాల కోసం కార్యాలయాలకు పరుగులు**




**విశాలాంధ్ర-గాలివీడు:** ఆటోమేటెడ్ పర్మనెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రే(అపార్) కోసం విద్యార్థులు నానా ఇక్కట్లు పడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పలువురు విద్యార్థులకు జనన ధృవీకరణ పత్రాలు లేవు, అపార్ నమోదుకు జనన ధృవీకరణ పత్రం తప్పనిసరి. దీంతోపాటు తప్పులు లేని ఆధార్ కార్డులు' ఉండాలి. దీంతో జనన ధృవీకరణ పత్రాలు పొందడానికి రెవెన్యూ, పంచాయతీ కార్యాల యాలు, ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారు. కింద నుంచి పైస్థాయి వరకు ఈ ప్రక్రియ పూర్తికావడానికి నెల రోజులు పడుతుంది.మరోవైపు ఆధార్ నమోదు కేంద్రాలు లేని మండలాల్లో విద్యార్థులు మరిన్ని ఇబ్బందులు పడుతున్నారు.జాతీయ విద్యా విధానం లో భాగంగా ప్రతి విద్యార్థికి గుర్తింపు కార్డు జారీకి ప్రభుత్వం ఆటోమేటెడ్ పర్మనెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ(అపార్)ను ప్రారంభిం చింది. వన్ నేషన్ - వన్ స్టూడెంట్ ఐడెంటిటీ పేరుతో విద్యార్థులకు ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేస్తున్నారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో ఒకటి నుంచి డిగ్రీ వరకు చదువుతున్న విద్యార్థులకు అపార్ నమోదు జరుగుతు న్నది. ప్రతీ విద్యార్థికి పాఠశాలలో నమోదైన వివరాలు, ఆధార్లో ఉన్న వివరాలు ఒకేలా ఉండాలి. అయితే 70 శాతం మంది పిల్లలకు పాఠశాలలో ఒక విధంగా,ఆధార్ మరోలా వివరాలు ఉన్నాయి. ఈ సమస్య ఉన్న -2లో

### అందరి సహకారంతో
## జిల్లా అభివృద్ధికి కృషి

**కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ శ్రీధర్ చెరుకూరి**

**విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ :** రాష్ట్ర ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా, ప్రజా ప్రతి నిధులు, జిల్లా అధికారుల సమన్వయ సహకారంతో, ప్రజల అభిమానంతో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తామని.. వైఎస్ఆర్ జిల్లా నూతన కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. బుధ వారం ఉదయం జిల్లా కలెక్టరే ట్‌కు చేరుకున్న ఆయన.. కలెక్టర్ ఛాంబర్ లో వేద పండితులు ఆశీర్వచనాలు అందించగా.. వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. వైఎస్ఆర్ జిల్లా ముఖ్య పాలనా అధికారిగా పదవీ బాధ్యతలు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. జిల్లాలో అక్షరాస్యతను పెంచడం, పేదరిక నిర్మూలన, ఉద్యోగ కల్పన..అనే మూడు ప్రధాన అంశాలపై ప్రత్యేక దృష్టిని సారిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా, ప్రజలు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారుల సహకారంతో.. కలెక్టర్‌గా.. కర్తవ్య నిబద్ధతతో ఉద్యోగ ధర్మాన్ని నెరవేరుస్తూ జిల్లాను -2లో

### రెడ్డివారిపల్లిలో
## వ్యక్తి దారుణహత్య

**విశాలాంధ్ర - రైల్వేకోడూరు:** మండలంలోని రెడ్డివారిపల్లి గ్రామ పంచా యితీ పరిధి లోని చెరువుకట్ట సమీపంలో చియ్య వరం కు వెళ్ళే మట్టి రోడ్డులో కంపచెట్ల వద్ద గుర్తు తెలియని వ్యక్తుల చేతుల్లో పితాని వెంకటనారా యణ(40) దారుణ హత్యకు గురయ్యాడు. వివరాలిలా ఉన్నాయి. జరిగిన సంఘటన గురించి రెడ్డివారిపల్లి గ్రామ పంచాయితీ వీఆర్ఓ పార్వతి స్థానిక పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హేమసుందర్ రావు,ఎస్ఐ నవీన్ బాబు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని అన్ని కోణాల్లో పరిశోధించి వివరాలు సేకరించి పోష్టు మార్టం నిమిత్తం మృతదేహాన్ని కోడూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.మృతుని సమీపంలో ఉన్న ఎపి39హెచ్ వి 1247 నెంబరు -5లో

## టీడీపీ ఎన్నారై కార్యాలయ ఏర్పాటు శుభపరిణామం

### ఎమ్మెల్యే మాధవి, శ్రీనివాసులు రెడ్డి

**విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :** జిల్లా నుండి విదేశాలకు వెళ్లే వారికోసం కడపలో ఆఫీస్ ఏర్పాటు చేసి సేవ చేయాలనుకోవడం శుభ పరిణామం అని ఇతర దేశాలకు వెళ్లి ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి అండగా నిలబడి తనవంతుగా సేవలు అందించేందుకు టిడిపి ఎన్ఆర్ఐ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నామని టిడిపి ఎమ్మెల్యే మాధవి, పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మార్కెట్ యార్డ్ సమీపంలో టిడిపి ఎన్నారై కార్యాల యాన్ని ప్రారంభించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ జిల్లాకు సంబంధించి అనేక మంది బతుకుదెరువు కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లి ఉన్నారన్నారు. అటువంటి వారి సహాయార్థం ఈ కార్యక్రమం ఏర్పాటైం దన్నారు. ఈ విషయంగా టిడిపి కేంద్ర పార్టీ కార్యాల యం కూడా ఎటువంటి సహాయ సహకారాలైనా అందించేందుకు సిద్ధంగా ఉంటుందన్నా రు. కార్యాలయ నిర్వాహకులు రహమతుల్లా మాట్లాడుతూ తాను ఒక ఎన్ఆర్ఐ గల్ఫ్‌లో పనిచేశానని చెప్పారు. టిడిపి ఎన్ ఆర్ ఐ కువైట్ ఉపాధ్యక్షులు తాను రాష్ట్రాభివృద్ధికి నిరంతరం శ్రమిస్తూ చంద్రబాబు అడుగుజాడల్లో ముందుకు వెళు తున్నానని -5లో

### ఎస్పీ హర్షవర్ధన్ రాజు
## బదిలీ

**విశాలాంధ్ర-కడప :** కడప ఎస్పీ హర్ష వర్ధన్ రాజును ప్రభు త్వం బదిలీ చేసింది. అలాగే చిన్న చౌక్ సీఐను కూడా సస్పెం డ్ చేసింది. వైసీపీ నేత వర్రా రవీంద్రరెడ్డి అరెస్టు వ్యవహారంలో ఇద్దరు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఫిర్యాదులు అందడంతో ప్రభుత్వం చర్యలకు దిగింది. పలువురు నేతలపై సోషల్ మీడియాలో వర్రా రవీంద్రారెడ్డి పోస్టులు పెట్టారని ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని మం త్రులు సైతం ఆరోపించారు. దీంతో సీరియస్‌గా తీసుకున్న ప్రభుత్వం కడప ఎస్పీ హర్షవర్ధన్ రాజును బదిలీ చేసింది. తక్షణమే హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్టు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.

## వేలంపాటలో రూ. 9లక్షలు ఆదాయం

విశాలాంధ్ర–గుర్రంకొండ: మండలం, చెర్లోపల్లి గ్రామంలో వెంచేసియున్న రెడ్డెమ్మ తల్లి దేవస్థానమునకు సంబంధించి కొండపై అమ్ముకొనుటకు అర్హత కోసం వేలం పాటలు నిర్వహించారు. టోల్గేట్. 4,23,000/, కొబ్బరికాయలు పూజా సామాగ్రి అమ్ముకొనుట కు 1,97000/, టీ, టిఫిన్ హొటల్ పెట్టుకొను 52,600/, శ్రీ అమ్మవారికి భక్తులు సమర్పించిన వస్త్రాల సేకరించు కొనుట 1,12,500/ , కూల్ డ్రింక్స్ ఐస్ క్రీమ్స్ అమ్ముకొనుట 40,700/, ల్యామినేషన్ ఫొటోలు బొమ్మలు అమ్ముకునే హక్కులకు 81,000/ బహిరంగ వేలం పాట దేవదాయశాఖ అధికారి రవి కుమార్ పర్యవేక్షణలో నిర్వహించడం జరిగినది. ఈ వేలం పాటల వలన రూ 9,06,800/ లు ఆదాయము సమకూరినది .ఈ మొత్తాన్ని సప్తగిరి గ్రామీణ బ్యాంకు వాయల్పాడు నందు జమ చేయబడునని ఆలయ ఈఓ శ్రీమతి మంజుల తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కరువు మండలాల జాబితా విడుదల

**విశాలాంధ్ర – సంబేపల్లి :** ఆంధ్రప్రదేశ్ లో 54 కరువు ప్రభావిత మండలాలు జాబితాను ఏపీ ప్రభుత్వం మంగళవారం విడుదల చేసింది , కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం రాయలసీమ ప్రాంతానికి చెందిన కర్నూలు,అనంతపురం, సత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లోని 54 మండలాలు కరువు బారిన పడినట్లు వెల్లడించింది. ఇందులో 27 తీవ్ర కరువు, మరో 27 మధ్యస్థ కరువు మండలాలుగా ప్రకటించారు. ముఖ్యంగా అన్నమయ్య జిల్లాలో 19 తీవ్ర కరువు మండలాలుగా ప్రకటించారు. అన్నమయ్య జిల్లాలో రాయచోటి నియోజకవర్గం నుంచి సంబేపల్లి మండలం కరువు మండలంగా ప్రకటించడం జరిగింది కరువు ప్రకటిత మండలాలకు ఇన్సూరెన్స్ రూపంలో, వడ్డీ రాయితీ రూపంలో రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది.

## ఉపాధిహామీలో మరిన్ని పనులను గుర్తించండి

విశాలాంధ్ర–సంబేపల్లి : గ్రామసభలు నిర్వహించి ఉపాధి హామీ పథకం ద్వారా మరిన్ని పనులను మరిన్ని గుర్తించండి సంబే పల్లి మండలం కరువు మండలంగా ప్రకటించినందున అత్యధిక పనులను గుర్తించండి అని అన్ని గ్రామాల పంచాయతీ సెక్రటరీలకు ఆదేశాలు జారీ చేసిన ఎంపీడీవో ఎన్.రామచంద్ర, బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి గ్రామాలలో కావలసిన సదుపాయాలు మరియు ఉపాధి హామీ పథకం కింద ఏవైతే పనులు వర్తిస్తాయో వాటిని వెంటనే సేకరించమని ఏపీఓలకు మరియు టెక్నికల్ అసిస్టెంట్లకు వారు ఆదేశాలు జారీ చేశారు అందులో భాగంగా బుధవారం అన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు గ్రామసభలు నిర్వహించారు ,ఈ సందర్భంగా ఎంపీడీవో రామచంద్ర మాట్లాడుతూ వ్యవసాయ పొలాల వరకు మరిన్ని మట్టి రోడ్లను మరియు చెరువు పూడికలను ప్రజలకు ఉపయోగపడే పనులను అన్నింటిని శరవేగంగా గుర్తించి నివేదికలు పంపాలని తెలిపారు.

# జిల్లా అభివృద్ధికి కృషి

**(మొదటి పేజీ తరువాయి)** రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా అభివృద్ధి పథంలో నడిపిస్తామ న్నారు. అందరికి అందుబాటులో ఉంటూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను.. ప్రజలకు సంతృప్త స్థాయిలో అందేలా కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ముందుగా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, ఇంచార్జి డిఆర్వో శ్రీనివాసులు, ఆర్డీవోలు కలెక్టర్‌కి మొక్కలను అందించి ఘనస్వాగతం పలికారు. అనంతరం పలువురు జిల్లా అధికారులు, కలెక్టరేట్ లోని సెక్షన్ అధికారులు, సిబ్బంది, ప్రముఖులు, పాత్రికేయులు, తదితరులు జిల్లా కలెక్టర్ కు పుష్ప గుచ్చాలు, పూల మొక్కలు అందజేసి.. తమ అభినందనలు తెలియజేశారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, ఇంచార్జి డిఆర్వో శ్రీనివాసులు, ఆర్డీవోలు, అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైవీయూలో విద్యార్థుల రక్తదానం

**విశాలాంధ్ర–కడప వైవీయూ :** యోగి వేమన విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం, ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విద్యార్థులు అధ్యాపకుల నుంచి విస్తృత స్పందన లభించింది. బుధవారం విశ్వవిద్యాల య ప్రాంగణం లోని డి ఓ ఏ కార్యాలయంలో జాతీయ సేవా పథకం సమన్వయకర్త డా.ఎన్. వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె. కృష్ణారెడ్డి , వై వియు పిజి కళాశాల ప్రధాన ఆచార్యులు ప్రొఫె సర్ ఎస్ రఘునాథరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య పి.పద్మ ప్రారంభించారు. స్వచ్ఛందంగా నడుం బిగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం చేయడంవల్ల ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారిని బతికించిన వారు అవుతారని తెలిపారు. ఆరోగ్యవం తులైన వారు ప్రతి ఆరు మాసాలకోసారి రక్తదానం చేయవచ్చన్నారు. తద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారన్నా రు. రక్తదానం చేసిన వారికి పండ్ల రసాలు అందజేసి అభినందించారు. ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ ఎన్ వెంకట్రామిరెడ్డి మాట్లాడు తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన రక్తదాన శిబిరంలో విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది కలసి వందమంది రక్తదానం చేశారని తెలిపారు. ఇందులో రెడ్ క్రాస్ సంస్థ సహకారం అందించిందని వివరిం చారు. కార్యక్రమంలో వైవీయూ ఆరోగ్య కేంద్రం డాక్టర్ నరేష్, రెడ్ క్రాస్ సంస్థ వైద్యాధికారి డా.యశస్వి రెడ్డి, ఎన్ఎస్ఎస్పిఓలు డా కె.శ్రీనివాస రావు, డా.ఎస్వీ వెంకటరమణ, డా.లలిత డా.సునీత డా.శ్రీధర్ రెడ్డి, డా.గంగయ్య, ఆచార్య విజయభారతి, ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ స్పెషలాఫీసర్ శివ శంకర్ రెడ్డి, జిల్లా కోఆర్డినేటర్ సుధాకర్, ల్యాబ్ టెక్నీషియన్లు, వై వి యు బయోకెమిస్ట్రీ విద్యార్థులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి గ్రామసభ

**విశాలాంధ్ర–రామాపురం** : భూ సమస్యల పరిష్కారానికి గ్రామసభ ఏర్పాటు చేసినట్లు రామాపురం తాసిల్దార్ రామాంజనేయులు అన్నారు. మండలంలోని చిట్లూరులో రెండవ రోజు బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇటీవల జరిగిన రీ సర్వేలో ఏర్పడ్డ భూ సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఆ గ్రామ తెలుగుదేశం పార్టీ మండల నాయకుడు గాలివీటి సురేందర్ రెడ్డి. మాట్లాడుతూ మండలంలోని చిట్లూరు గ్రామంలో 5114.-76 ఎకరాల భూమి రీ సర్వే చేశారని ఈ సర్వేలో చాలామంది రైతులు భూమి కొలతలకు సక్రమంగా లేక పూర్తి ఇబ్బందులు పడ్డారని అన్నారు. అలాంటి వారు ఉంటే గ్రామసభలో తమ సమస్యలు తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని తాసిల్దార్ రామాంజనేయులు తెలిపారు. ఈ సమావేశంలో ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాసిల్దార్ కృపావతి. ఆర్ఐ సమ్మద్ ఖాన్. సర్వేర్. వీఆర్వోలు టిడిపి రాజంపేట పార్లమెంట్ కార్యదర్శి తుమ్మల ఓబులేసు, మండల క్లస్టర్ ఇంచార్జ్ చింతపిచ్చేలా రామకృష్ణ గౌడ్. దేవా దర్శన్ రెడ్డి. రైతులు గ్రామ ప్రజలు. పాల్గొన్నారు.

# ‘అపార్’కు ఆపసోపాలు

**(మొదటి పేజీ తరువాయి)** వారంతా ఆధార్ నమోదు కేంద్రాలకు వెళ్లి సవరించుకున్న తర్వాతనే అపార్లో నమోదు చేసుకోవాలి. ఈ కార్డుల జారీ బాధ్యతలను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అప్పజెప్పింది. ఈనెల 30 వ తేదీలోగా పూర్తి చేయాలని గతంలోనే ఆదేశాలు జారీ అయ్యాయి. పాఠశాల రికార్డుల్లో నమోదైన వివరాల ప్రకారం ఆధార్లో సవరణ చేసుకోవడానికి యూఐడీ వారు జనన ధ్రువీకరణ పత్రం తప్పనిసరి చేశారు. అయితే చాలా మంది విద్యార్థులకు జనన ధ్రువీకరణ పత్రాలు లేకపోవడంతో వాటి కోసం రెవెన్యూ,పంచాయతీ కార్యాలయాలు,ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారు. జనన ధ్రువీకరణ పత్రం కావాలంటే తొలుత పంచాయతీ కార్యాలయంలో నాన్– ట్రేస్ సర్టిఫికెట్ తీసుకుని మీ సేవా లేదా సచివాలయాల్లో తగిన ధ్రువపత్రాలతో తహసీల్దార్ కు దరఖాస్తు చేసుకోవాలి.దీనిని క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆర్డీఓకు నివేదిస్తారు.ఆర్డీఓ పరిశీలన అనంతరం పుట్టిన తేదీ ధ్రువపత్రం జారీ చేస్తారు. ఈ ప్రక్రియ పూర్తికావడానికి 20 రోజుల నుంచి 30 రోజులు పడుతున్నది.అయితే అపార్లో నమోదుకు ఈ నెలాఖరు వరకే గడువు వుండటంతో పిల్లల జనన ధ్రువీకరణ పత్రాల కోసం విద్యార్థుల తల్లిదండ్రులు అష్టకష్టాలు పడుతున్నారు.

**సరిచేసుకునేందుకు అవస్థలు:** విద్యార్థులకు సంబంధించి పాఠశాలల రికార్డుల్లో నమోదైన పుట్టిన తేదీకి, ఆధార్ కార్డులో ఉన్న పుట్టిన తేదీకి తేడాలు ఉన్నాయి. కొందరి పిల్లల ఆధార్ కార్డుల్లో పుట్టిన తేదీ, నెల లేకుండా కేవలం సంవత్సరం మాత్రమే ఉంది. ఇది మార్పు చేయాలంటే జనన ధృవపత్రం తప్పనిసరి.గ్రామీణ ప్రాంతాల్లో పుట్టిన తేదీ ధ్రువపత్రాలు తీసుకున్న వారు చాలా తక్కువ.ఇప్పుడు దీని అవసరం పడడంతో కార్యాలయాలకు పరుగులు తీస్తున్నారు.జనన ధ్రువపత్రం కావాలంటే.. ముందుగా పంచాయతీ కార్యాలయంలో నాన్ ట్రేస్ సర్టిఫికెట్ తీసుకొని రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలి.దీన్ని తహసీల్దార్ పరిశీలించి ఆర్డీవోకు పంపిస్తారు.ఆర్డీవో పరిశీలన అనంతరం పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రం జారీ చేస్తారు. ఈ తంతాంగం అంతా జరిగే సరికి సుమారు 15 రోజులు నుంచి 30 రోజులు పడుతుంది.

ఈలోపు అపార్ నమోదు గడువు ముగుస్తుందని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు.పాఠశాలల రికార్డుల్లోని వివరాల ప్రకారం విద్యార్థుల ఆధార్ కార్డులో వివరాలు మార్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఆధార్ సవరణ బాధ్యత హెచ్ఎంలకు అప్పగిస్తే ప్రయోజనం ఉంటుందని అంటున్నారు. దీనికోసం ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తే అపార్ నమోదు మరింత వేగవంతం అవుతుంది.

**అపార్‌తో ప్రయోజనం:** అపార్ కార్డు కూడా విద్యార్థులకు ఎంతో కీలకం కానుంది. ఇందులో విద్యార్థులకు సంబంధించిన పూర్తి సమాచారం పొందుపర్చనున్నారు. 12 అంకెలతో కూడిన జీవిత కాల ఐడీ నెంబర్ ఇస్తారు. దీని ద్వారా విద్యార్థులు అకడమిక్ రికార్డులను ఎక్కడి నుంచైనా, ఎప్పుడైనా పొందవచ్చును. విద్యార్థుల విద్యా ప్రమాణం, విజయాలను ఎప్పటికప్పుడు నమోదు చేయడంతో పాటు ట్రాక్ చేస్తుంది. అలాగే ఒక పాఠశాల నుంచి మరోక పాఠశాలకు బదిలీ అయ్యేందుకు ఉపయోగపడుతుంది.

## పొలం పిలుస్తుంది కార్యక్రమం...

**విశాలాంధ్ర–కడప :** కడప మండలంలోని పాలెంపల్లి,పాతకడప గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులు సాగు చేసిన వరి పంటను పరిశీలించి సమగ్ర సస్యరక్షణ మరియు పోషక యాజమాన్యం గురించి సూచనలు ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా వరిలో దోమపోటు వచ్చే ఆస్కారం ఉన్నది. దీని నివారణకు రాను ఇమిడో క్లోఫిడ్ 0.5 ఎంఎల్ లీటరు నీటికి లేదా ఎసిఫేట్ వన్ గ్రామ్ లీటర్ నీటికి లేదా థియోమిథాక్సమ్ 0.5 గ్రామ్ లీటర్ నీటికి అదేవిధంగా అగ్గి తెగులు ఆశించే అవకాశం ఉన్నది. కావున ట్రై సైక్లో జోల్ 0.6 గ్రామ్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని, ముఖ్యంగా ఎకరంకు 200 లీటర్ల మందు ద్రావణం మొదళ్ళు బాగా తడిచేటట్లు పిచికారి చేసుకోవాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో కడప మండల వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ రెడ్డి, ఏఈవోలు పావని, మెహరాజ్, రైతులు పాల్గొన్నారు.

## దళితులకు మంజూరు చేసిన ఇంటి స్థలాలు చూపండి

**విశాలాంధ్ర–రామాపురం :** అన్నమయ్య జిల్లా. రామాపురం మండలం. సుద్దమల్ల గ్రామ పరిధిలోని ఎగువ హరిజనవాడ లోని 50 దళిత కుటుంబాలకు 1994 నాటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఇచ్చిన నివాస స్థల పట్టాలకు స్థలాలు చూపించాలని స్థలము వద్ద సిపిఐ ఆధ్వర్యంలో బుధవారం నిరసన తెలియ జేశారు. అనంతరం తాసిల్దార్ రామాంజ నేయులు కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్ది గాళ్ళ శ్రీనివాసులు ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి సుమిత్ర సిపిఐ మండల నాయకులు ఓబులేసు గణేష్ మహిళా సంఘం కార్యకర్తలు ప్రమీల స్వర్ణ పాల్గొన్నారు.

## వాహనదారులు హెల్మెట్ తప్పకుండా ధరించాలి : ఎస్ఐ

**విశాలాంధ్ర – సంబేపల్లి :** సంబేపల్లి మండలం లో ఎస్సై భక్తవత్సలం తన సిబ్బందితో కలిసి బుధవారం ముమ్మరంగా వాహనాలు తనిఖీ చేశారు పలు వాహనాల రికార్డులను పరిశీలించారు రికార్డులు సరిగాలేని వాహనాలను హెల్మెట్ ధరించని వారికి సీట్ బెల్ట్ ధరించని వారికి జరిమానాలు విధించామన్నారు ,ఈ సందర్భంగా ఎస్సై భక్తవత్సలం మాట్లాడుతూ టూవీలర్ ,ఫోర్ వీలర్ డ్రైవింగ్ వాహనదారులు కచ్చితంగా ప్రయాణం చేసేటప్పుడు హెల్మెట్ సీట్ బెల్ట్ ధరించాలి అంతే కాకుండా వాహనదారుల అన్ని రికార్డులు సక్రమంగా ఉంచుకోవాలని ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే ప్రమాదాలు జరగవన్నారు.

# బాధితునికి న్యాయం చేయండి

## స్టేషన్ ఎదుట వికలాంగుల ధర్నా

**విశాలాంధ్ర – చెన్నూరు :** వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో చెన్నూరు పోలీస్ స్టేషన్ నందున వికలాంగు డైన సురేష్ బాబుకు అన్యాయం జరిగినందు వలన అతనికి న్యాయం చేయాలని వికలాం గ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు చిన్న సుబ్బయ్య. చెన్నూరు పోలీస్ స్టేషన్ ముందు నిరసన వ్యక్తం చేశారు. బాధితునికి న్యాయం చేయాలని అన్యాయం చేసిన వారిపై కేసు నమోదు చేయాలని సిఐని కోరడం జరిగింది. సిఐ పురుషోత్తం రాజు మాట్లాడుతూ మంజులా దేవి అనే ఆమె పైన కేసు నమోదు చేయడం జరిగిందనీ తెలిపారు. పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు చిన్న సుబ్బయ్య మాట్లాడుతూ సిఐ స్పందించి ఎఫ్ఐఆర్ నమోదు చేసి, ఎఫ్ఐఆర్ కాపీ మాకి ఇవ్వడం జరిగిందని, వాళ్ల భర్త మీద కూడా కేసు పెట్టాలని, శివరామిరెడ్డి మీద బామ్మర్ది మీద కూడా కేసు కట్టాలని వికలాంగుల అందరం కోరారు. శనివారానికి వాయిదా వేయడం జరిగింది. ఆయనను పిలిపించి ఇల్లు మాకు ఇప్పించాలని మేమందరం కూడా కోరడం జరిగింది. దానికి సిఐ స్పందించి పురుషోత్తం రాజు దానికి ఏకీభవించారు మేం కూడా దానికి స్పందిస్తూ అంద రం కూడా శనివారం వరకు టైం తీసుకుని సమస్య ను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎ బి సుబ్బారావు, జిల్లా అధ్యక్షుడు మాతయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మానే కింద వెంకటేష్, ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడ కేవెన్ రాజు, ఏమేస్పి జిల్లా అధికార ప్రతినిధి కే మాతయ్య బాబు, ఆంజనేయులు, నగర అధ్యక్షుడు ప్రసాద్ ఓబయ్య, ఎరుకలయ్య, కమలాపురం నియోజకవర్గ ఇన్చార్జి ఎం ఎస్ పి నరసింహులు,జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి లలిత, కమలాపురం నియోజకవర్గ ఇన్చార్జి సుబ్బరాయుడు, గురయ్యా, ఆరిపుల్లా, అనుబంధ సంఘ నాయకులు తదురులు పాల్గొన్నారు.

## అక్రమ మట్టి తవ్వకాలు అరికట్టండి

**విశాలాంధ్ర- కడప :** సిద్ధవటం మండలం టక్కోలి ఎర్ర చెరువు నందు రైతుల పొలాల వద్ద మట్టి తవ్వకాలు జోరుగా సాగుతున్నాయని దీని ప్రభావం వల్ల పంట పొలాలు దెబ్బతింటున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతు సుబ్బారెడ్డి బుధవారం పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎర్ర చెరువు కూత వేటు దూరంలో గ్రామ సచివాలయం సిబ్బంది ఉన్నా అక్రమ మట్టి తవ్వకాలు కట్టడి చేయలేదని మట్టి తవ్వకాలు జరిపి జిల్లా కేంద్రంలో ఒక్కో ట్రాక్టర్ ధర 4000 రూపాయలు విక్రయిస్తున్నారని మా పంట పొలాలు దెబ్బతింటున్నాయి అధికారులు తక్షణమే కట్టడి చేసి మా పొలాలు కాపాడాలని ఆయన కోరారు. ఇన్చార్జ్ తహల్దార్ మాధవి లతను మట్టి తవ్వకాలపై వివరణ కోరగా ఎర్ర చెరువు నందు అక్రమ మట్టి తవ్వకాలు జరగకుండా కట్టడి చేస్తామని ఆ ప్రాంతంలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తామని ఆమె అన్నారు.

## ఆదర్శ పాఠశాలల్లో ఆట స్థలాలు తయారీ

**విశాలాంధ్ర- రామాపురం:** మండలంలోని ఆదర్శ పాఠశాలల్లో బుధవారం ఎన్ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ఆటస్థలం తయారీకి ఆదర్శ పాఠశాల. జూనియర్ కాలేజీ. పరిధిలో ఉన్న స్థలాన్ని వాలంటర్లు ఆట స్థలము ను సుబ్రపరచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్యామలాదేవి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆటస్థలం సంబంధించి వివిధ కోర్టులను ఏర్పాటు చేయుటకు ఎన్ఎస్ఎస్ పూనుకోవడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు.ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో పాఠశాల. గ్రామాల. పట్ల బాధ్యతలను విద్యార్థుల్లో దేశభక్తి పెంపొందించడం ఎన్ఎస్ఎస్ స్కీం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అప్రాచె బేగం. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ చిన్న రెడ్డప్ప. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సఫాయి కార్మికులకు కిట్లు అందజేత

**విశాలాంధ్ర- పులివెందుల:** పులివెందుల పట్టణంలో మున్సిపల్ కమిషనర్ రాముడు, మున్సిపల్ చైర్మన్ డా వి వర ప్రసాద్, మున్సి పల్ ఇన్చార్జి వై యస్ మనోహర్ రెడ్డిల ఆధ్వర్యంలో బుధవారం ది నేషనల్ యాక్షన్ ఫర్ మేకనైజ్డ్ శానిటేషన్ ఏకోసిస్ట మ్ (నమస్తే)కార్యక్రమంలో భాగంగా సఫాయి కర్మచారి ,(సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్) కార్మికులకు ప్రత్యేకంగా పి పి ఈ కిట్స్ ను అందజేశారు. కమిషనర్ రాముడు మాట్లాడుతూ సఫాయి కార్మ చారి కార్మికులు ఆరోగ్యంగా ఉండాలంటే పి పి ఈ కిట్స్ ధరించి విధుల్లో పాల్గొనాలని అన్నారు.సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేసిన అనంతరం పి పి ఈ కిట్స్ ను శుభ్రంగా ఉంచుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కిషోర్,ఖాదర్ బాషా,కో ఆప్షన్ సభ్యులు చంద్రమౌళి, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## జెఎన్టియు ప్రిన్సిపల్‌గా ప్రొఫెసర్ విష్ణువర్ధన్

**విశాలాంధ్ర- పులివెందుల:** పులి వెందుల ఇంజనీరిం గ్ కళాశాల ప్రిన్సి పాల్‌గా ప్రొపెసర్ డి. విష్ణువర్ధన్ బుధవారం బాధ్యతలు స్వీక రించారు. పులివెందుల ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ గా ప్రొఫెసర్ ఈ.అరుణ కాంతి స్థానంలో విష్ణువర్ధన్ బాధ్యతలు చేపట్టా రు. ప్రొఫెసర్ ఈ.అరుణ కాంతి జేఎన్టీయూ అనంతపురం కళాశాల కు బదిలీ అయ్యారు. నూతన ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి.విష్ణువర్ధన్ కు జెఎన్టియు అనంతపురం వైస్ ఛాన్సులర్ ప్రొఫెసర్ హెచ్. సుదర్శన్ రావు, డైరెక్టర్ ప్రొఫెసర్ భానుమూర్తి పుష్పగుచ్ఛం అందిం చి శుభాకాంక్షలు తెలియజేశారు. కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది నూతన ప్రిన్సిపాల్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# అవగాహనతో ఉజ్వల భవిష్యత్‌కు బాటలు

**-మంచి చెడులను గ్రహిస్తే ప్రయోజనం: బాలల పరిరక్షణ విభాగం ప్రతినిధి మహేష్**

**-విద్యార్థులకు తొందరపాటు నిర్ణయాలు తగవు : కళాశాల ప్రిన్సిపల్ త్రివిక్రమ్‌రెడ్డి**

**విశాలాంధ్ర-యర్రగుంట్ల :** సమాజంలో కొనసాగుతున్న పరిస్థితులపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవడం ద్వారా ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేయాలని జిల్లా బాలల పరిరక్షణ విభాగం ప్రతినిధి జి.మహేష్ పేర్కొన్నారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశానుసారం బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం సారధ్యంలో కిశోరి వికాసం కార్యక్రమం జరిగింది. మహేష్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ బాలల న్యాయ చట్టం, పోక్సో చట్టం, చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1098తో పాటు ఇటీవలి కాలంలో పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలు వాటి బారిన పడకుండా ఉండేందుకు తీసుకోవా ల్సిన జాగ్రత్తలపై సుదీర్ఘ ఉపన్యాసం ఇచ్చారు. 18 ఏళ్లలోపు ఉన్నవారికి ప్రత్యేక చట్టాలు ఉన్నాయని అవగాహన కల్పించారు. మిషన్ వాత్సల్య పథకం ద్వారా అందే సేవలను వివరించారు. మంచి చెడులను గ్రహిస్తూ అవగాహనతో నడుచుకున్నప్పుడే ప్రతి ఒక్కరికీ ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. కళాశాల ప్రిన్సిపల్ త్రివిక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా సత్ప్రవర్తనతో మెలగడం ద్వారా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఉమాదేవి, వార్డు మహిళా పోలీసులు సుగుణ, ఉమామహేశ్వరితో పాటు కళాశాల అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

# రెండు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురికి గాయాలు

**విశాలాంధ్ర-మదనపల్లె :-** రెండు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు గాయపడ్డారు. బాధితుల కథనం మేరకు.. ములకలచెరువు మండలం వేపూరు కోట పంచాయితీ, రెడ్డివారిపల్లికి చెందిన బి. అప్పిరెడ్డి (52) తంబళ్లపల్లె ట్రాన్స్కో విభాగంలో లైన్మెన్‌గా పని చేస్తున్నాడు. విధులు ముగిం చుకుని ద్విచక్ర వాహనంలో స్వగ్రామానికి బయల్దే రాడు. మార్గ మద్యం లోని దేవల చెరువు వద్ద టెంపో ఢీకొన డంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికు లు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో క్షతగాత్రున్ని మదనపల్లె ప్రభుత్వా స్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు తిరుపతి రుయాకు రెఫర్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

**రైతులకు తీవ్ర గాయాలు:** కురబలకోట మండలం, తెట్టు గ్రామం, పులుసు గుంతలకు చెందిన రైతు రాము(52) ద్విచక్ర వాహనంలో బుధవారం అంగళ్లుకు బయల్దేరాడు. అదే పంచాయతీ తెట్టుకు చెందిన మరో రైతు అదేప్ప (60) అంగళ్లు నుంచి స్వగ్రామానికి బైక్ లో బయల్దేరాడు. మార్గ మధ్యంలోని మండెం వారిపల్లె గంగమ్మ గుడి వద్ద రెండు వాహనాలు ఎదురెదురు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు రైతులు తీవ్రంగా గాయపడగా 108లో మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ఇద్దరి పరిస్థితి ఆందోళన కరంగా ఉండడంతో తిరుపతికి రెఫర్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ముదివేడు ఎస్సై దిలీప్ కుమార్ తెలిపారు.

## ఎంపీ అవినాష్ రెడ్డిని సన్మానించిన ఆర్‌సిడిఎస్ నేతలు

**విశాలాంధ్ర-పులివెందుల:** కడప పార్లమెంటు సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డికి ఇంటర్నేషనల్ హైవే రోడ్లు వర్కింగ్ కమిటీ సభ్యులుగా కేంద్ర ప్రభుత్వం నియమించడంతో పులివెం దులలో ఆయన నివాసంలో బుధవా రం రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ నాయకలు రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి , కదిరి వైఎస్ఆర్పిపి లీగల్ సెల్ నియోజకవర్గ కన్వీనర్ అడ్వకేట్ లింగాల లోకేశ్వర్ రెడ్డి , మాజీ మండల కన్వీనరు చంద్రశేఖర్ రెడ్డి ఘనంగా సన్మానించా రు. అనంతరం అవినాష్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ ఎంపీ అవినాష్ రెడ్డికి హైవే రోడ్ల వర్కింగ్ కమిటీ సభ్యులుగా నియమించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులు, పులివెందుల, కదిరి యోజకవర్గం వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దిరసవంచలో పొలం పిలుస్తుంది

**విశాలాంధ్ర – బ్రహ్మంగారిమఠం :** మండలం దిరసవంచ పంచాయతీలో సచివాలయం-1 రైతు సేవా కేంద్ర పరిధిలోని రామచంద్రపురం చౌటుపల్లె గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. వారానికి రెండు రోజులు (మంగళ, బుధ వారాలలో) మండల వ్యవసాయ అధికారి అనుబంధ శాఖల అధికారులు శాస్త్రవేత్తలు మరియు ప్రజాప్రతినిధులతో క్షేత్ర సందర్శన చేస్తామని మండల వ్యవసాయ అధికారి కొత్తపల్లి ప్రవీణ్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా వరి పంటలను మిరప పంటలను పరిశీలించి సలహాలు సూచనలను మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ ఇవ్వడం జరిగింది.


**In The Court Of The Hon'ble IV th Addl Dist Judge: Kadapa**

M.V.O.P.No. **243/2022**

Mallisetty Nagarjuna - Plaintiff

VS

R. Venkatesh, S/o Reddy charla Venkataraman, aged about 23 years, Hindu, Cardriver, R/o D.No; 6/2, Peddagollapalli(vil..), H/o Chinnagollapalli, T.Sundupalli mandal, Kadapa Dist. - Respondant No.3

**Notice**

ఇందుమూలముగా తెలియజేయడ మేమన గా వాదికి, పై ప్రతివాది యొక్క కారు ఆక్సిడెంటులో కలిగిన గాయములకు గాను, వాది పై ప్రతివాదిపైన దాఖలుచేసిన పిటీషను వాయిదా 21-11-2024వ తేదిన వున్నది. కావున పై ప్రతివాది 21-11-2024వ తేదిన ఉదయం 10-30 గంటలకు వకీలు ద్వారాగాని, లేక ఖుద్దున గానీ పై కోర్టు నందు హాజరైఆక్షేపణలు వున్నయడల తెలుపుకోవలెను. లేనియడల పరోక్షముగా తీర్మానిం చబడును.

యం. రామాంజనేయ రెడ్డి,

టి. శ్రీనివాసులు రెడ్డి, అడ్వకేట్స్, కడప



**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ నీటి పారుదల సంస్థ:: కడప విభాగం**

షార్ట్ టెండరు ప్రకటన

టెండర్ నోటీసు : **09/ఇఇ/ఆర్ఐసి/ కెడిపి/ 2024-25** తేది: **06-11-2024**

వైఎస్ఆర్ జిల్లా యందు 75.00 లక్షల అంచనా విలువ గల వివిధ గ్రాంట్స్ క్రింద మంజూరు అయిన 11 పనుల కొరకు సీలు వేసిన టెండర్లు కోరబడుతున్నవి. టెండరు షెడ్యూలు దరఖాస్తు చివరి తేది 12.11.2024 టెండరు స్వీకరణకు చివరి తేది: 18.11.2024 మ॥ 3.30 గంటల వరకు .

మిగతా వివరములకు కార్యాలయ పనివేళ యందు సంప్రదించవలసినదిగా కోరడమైనది.

సం/- **కార్యనిర్వహక ఇంజనీర్, కడప డివిజన్, కడప**

## వైసీపీ ప్రభుత్వ నిర్వాకంతో రైతులకు ఇబ్బందులు

-పరిష్కరించాలని గ్రామ సభలతో కూటమి ప్రభుత్వం చొరవ

- టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : వైకాపా పాలనలో భూముల రీసర్వేలో చోటుచేసుకున్న ఘోరాలు బయట పడ్డాయని ఏకపక్షంగా రీసర్వే చేశారని భూ ముల విస్తీర్ణం తగ్గిం దని హద్దులు మార్చేశా రని భూ హక్కు పత్రాల్లో తప్పులు దొర్లాయని సదరు రైతులు గ్రామ సభల్లో గోడు చెప్పు కుంటున్నారు. కమలాపురం మండలం దేవరాజు పల్లె గ్రామంలో బుధవారం గ్రామసభ జరిగింది. కార్య క్రమం లో పాల్గొ న్న తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి గత ప్రభుత్వ నిర్వాకంపై మండిపడ్డారు. అప్పట్లో ప్రచారం కోసం వైకాపా ప్రభు త్వం చేపట్టిన రీ సర్వేలోని ఈ లోపాలను పరిష్కరించి రైతులకు సమస్యలు లేకుండా చేయాలనే ఎన్డీఏ ప్రభుత్వం గ్రామ సభలు తలపెట్టిందన్నారు. రెవెన్యూ, సర్వే అధికారులు సభలకు హాజరవు తుండడంతో కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుం డానే రైతులు తమ భూ సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిం చుకుంటున్నారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మండల తాహసీల్దార్‌తో పాటు ఇతర అధికారులు, రైతులు ఎన్డీఏ కూటమి నాయకులు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా ఎన్నికైన కిరణ్ కుమార్, సురేష్ బాబు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : అన్నమయ్య జిల్లా ఎపి ఎస్పిడిసిఎల్ ఆంధ్రప్రదేశ్ పవర్ డిప్లమో ఇంజనీర్స్ అసోసియేషన్ కార్య వర్గం ఎన్నికలో రాజంపేట డివిజన్ ట్రెజరర్ గా ఓబులవారిపల్లి మండల ఇంఛార్జి ఎఇ ఎకె పాటి కిరణ్ కుమార్ ను,జెఇ ఎం సురేష్ బాబు ఆర్గనైజే షన్ సెక్రటరీ గా ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ట్రెజరర్ గా, ఆర్గనైజేషన్ సెక్రటరీ గా ఏకగ్రీవంగా ఎన్నికకు సహకరించిన, కృషి చేసిన వారికి అందరికీ కిరణ్ కుమార్, సురేష్ బాబు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. వారు మాట్లాడుతూ నూతన కార్యవర్గం నియమ నిబంధనలకు లోబడి పని చేస్తూ కార్యవర్గాన్ని బలోపేతం చేస్తామన్నారు. ఎపిఎస్పిడిసిఎల్ సంస్థలో పని చేస్తున్న సిబ్బంది సమస్యలను నూతన కార్యవర్గం దృష్టికి తీసుకుపోయి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

## ఆర్థిక శాస్త్రంలో ఈశ్వర రెడ్డికి వైవీయూ డాక్టరేట్

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం ఆర్థిక శాస్త్ర శాఖ పరిశోధకులు జి. ఈశ్వర రెడ్డికి విశ్వవిద్యాలయం డాక్టరేట్ ను ప్రదానం చేసింది.ఆర్థిక శాస్త్ర శాఖ సహ ఆచార్యులు డా. తుమ్మలూరు సందర్శన రెడ్డి పర్యవేక్షణలో అగ్రికల్చర్ ట్రాన్స్ ఫర్మేషన్ ఇన్ ఆంధ్రప్రదేశ్ ఏ కేస్ ఆఫ్ రాయలసీమ రీజియన్ అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను ఆయనకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కె.ఎస్.వి.కృష్ణారావు ప్రకటించారు. ఈశ్వరరెడ్డి రాసిన పరిశోధన వ్యాసాలు పలు జాతీయ జర్నల్స్లో ప్రచురితమ య్యాయి. ఈయన ఎర్రగుంట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎకనామిక్స్ అధ్యాపకులుగా పనిచేస్తున్నారు. డాక్టరేట్ పొందిన ఈయనను వైవీయూ వీసీ ఆచార్య కె.కృష్ణారెడ్డి, కులసచివులు ఆచార్య. పి.పద్మ, ప్రధానాచార్యులు ఎస్.రఘునాథరెడ్డి, ఆర్థిక శాస్త్ర శాఖ అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు, మిత్రులు అభినందించారు.

# అభివృద్ధిని చూసే టీడీపీలోకి వలసలు

విశాలాంధ్ర - వీరబల్లి : వైసిపి పాలన పట్ల, నేతల తీరు పట్ల విసుగు చెంది టిడిపి పార్టీలోకి వస్తున్నారని మండల టిడిపి నాయకుడు తాటిగుట్ల శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన స్వగృహంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కొంత మంది అవగాహన లేకుండ పదవులు కాపాడుకునేందుకే టిడిపి పార్టీలోకి వస్తున్నారనే ప్రచారం చేసుకోవడంలో వాస్తవం లేదన్నారు. వారికి పదవులు కొత్త ఏమి కాదని, పేరు ప్రఖ్యాతలు ఉన్న ఉన్న నాయకులను ఆహ్వానిస్తున్నామని అన్నారు.మండలంలోని అన్ని గ్రామాల ను అభివృద్ధి బాటలో నడిపించేందుకు సమిష్టిగా కృషి చేస్తామని అన్నారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు , టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ఆదరణ చూసి రాష్ట్రంలో వలసలు మొదలు అయ్యాయని రాష్ట్రాన్ని కాపాడు కోవాలని ఆలోచన ఉన్న వారందరని పార్టీలోకి రావాలని పిలుపు నిచ్చారు. మండలంలోని వైసిపి నేతలు మరికొందరు కూడ టిడిపిలో చేరేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. మండలంలోని సీనియర్ నేతలు, కార్య కర్తలను కలుపుకొని వారి సూచనలతో మండలం అంతా పసుపు మయం చేస్తామని అన్నారు.ఆధారాలు లేని ఆరోపణలు మానుకొని మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## ప్రకృతి వ్యవసాయం ఉత్తమమైన మార్గం

విశాలాంధ్ర - కొండాపురం: ప్రకృతి వ్యవసాయం వల్ల తక్కువ ఖర్చుతో ఆరోగ్యకరమైన పంట లను పండించడమే కాకుండా మంచి దిగుబడితో అధిక లాభాలు పొందవచ్చని ముద్దనూరు సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకటసుబ్బయ్య, కొండాపురం మండల వ్యవసాయ అధికారి రామాంజనేయులు రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని సుగుమంచిపల్లి రైతు సేవా కేంద్రం పరిధిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం రైతులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల రోజుల లోపు శెనగపంటకు వేప గింజల కషాయాన్ని 5మిల్లీమీటర్/ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని దీనివల్ల పచ్చ పురుగు ఉధృతిని అరికట్టవచ్చని సూచించారు. రైతులు విచక్షణ రహితంగా పురుగుమందులు, రసాయనిక ఎరువులు వినియోగించడం వల్ల భూసారం దెబ్బతింటుందని పేర్కొన్నారు. పంట మార్పిడి వల్ల పంట దిగుబడి అధికంగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శివనారాయణ, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాలువను పరిశీలించిన మున్సిపల్ కమీషనర్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక కూరగాయల మార్కెట్‌కు పోయే దారిలో ఉన్న కల్వర్టును బుధవారం ఉదయం మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున పట్టణ పర్యటనలో భాగంగా పరిశీలించారు. అదేవిధంగా కొర్రపాడు రోడ్డులోని వివేకానంద క్లాత్ మార్కెట్ వైపున్న కాలువను వెం టనే ఏర్పాటుచేయుటకు ఇంజనీరింగ్ విభాగం వారిని అంచనా తయారు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెడతా మని, అదేవిధంగా కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని శానిటేషన్‌ను సిబ్బందిని సూచించారు.

# 12 నుంచి వీరబ్రహ్మేంద్ర స్వామి జయంతి మహోత్సవం

### 13న బ్రహ్మంగారు, గోవిందమాంబ కళ్యాణం

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : ప్రముఖ పుణ్యక్షేత్ర మైన శ్రీమద్విరాట్ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారి షోడ శోత్తర చతుశ్శత 416వ జయంతి మహోత్సవం అంగరంగ వైభవంగా ఈనెల 12వ తేదీ నుండి 14 వరకు వైభవంగా నిర్వహిస్తారు. కార్తీక శుద్ధ ద్వాదశీ రోజున శ్రీవారు జయంత్యుత్సవము జరుపలెనని పూర్వపు మఠాధిపతులవారి ఆదేశానుసారము స్వస్త శ్రీ చాంద్రమానేన క్రోధి, నామ సంవత్సరం కార్తిక శుద్ధ ఏకాదశి మంగళవారం నవంబర్ 12 తేదీన నుండి కార్తీక శుద్ధ త్రయోదశి గురువారం వరకు త్రయాహ్నిక దీక్షాగా పరశివ విశ్వకర్మ ఆగ మోక్తముముగా జరుగు శ్రీ స్వాముల వారి షోడశోత్తర చతుశ్శత 416వ జయంతి మహోత్స వాలు కార్యక్రమాలను భక్తులు మధ్య అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. దేవస్థానం పరిధిలో ప్రతిరోజు సుప్రభాత సేవలు అభిషేకాలు కుంకుమార్చనలు గణపతి పూజ అఖండ స్థాపం అనేక కార్యక్రమాలతో పాటు సాంస్కృతి కార్యక్రమాలు రాత్రికి 6 గంటలకు, మృత్సంగ్రహాము, అంకురార్పణ, స్వరతో భద్ర గణ మండపారాధన, సమస్త మండపారాధనలు ప్రధాన మూర్తి హోమములు అగ్ని ప్రతిష్ఠ అవహన, దేవ దేవతల హోమములు, అగ్ని ప్రతిష్ఠ యాగశాల బలిహరణ తీర్థప్రసాద్ వినియోగం, రాత్రికి హరికథ కళాక్షేపం 13వ తేదీ బుధవారం కార్తీక శుద్ధ ఏకాదశి స్వాములవారి పవిత్ర మైన అవతరించిన సుదినం ఉదయం 5 గంటలకు సుప్రభాత వేదస్వస్తి పారాయణము, 8 గంటలకు అవాహిత నిత్యపూజ సర్వ దేవత హోమములు, 9 గంటలకు, షోడశోత్తర చతుశ్శత 416 కలిసి పూజ, దేవతా వాహనము, విశేషార్చనలు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి పార్కులో ప్రతిష్ఠించిన స్వాముల వారి శిల్ప మూర్తికి క్షీరాభిషేకం పంచామృత అభిషేకం, షోడశోత్తర చతుశ్శత, కలశ స్నపనము విశేష పూజ మధ్యాహ్నం 11 గంటలకు స్వాములవారి చూర్ణిక హోమాం నేవేద్య మంత్రపుష్పం మంగళహారతి తీర్థప్రసాదా లు వినియోగం వేద స్వస్తి యజ్ఞశాల వైదిక కలాపములు రాత్రికి అంగరంగ వైభవంగా శ్రీ గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తారు. కళ్యాణంలో పాల్గొన్నవారు రూ.2,116 చెల్లించి వారి పేర్లు నమోదు చేయించుకొని కళ్యాణంలో పాల్గొనవచ్చని ఆలయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ, పర్యవేక్షణలో దేవస్థానం మేనేజర్, ఈశ్వరయ్య ఆచారి ఆధ్వర్యంలో దిగవంత మఠాధిపతులు కుమారులు ఆధ్వర్యంలో నిర్వహిస్తారు.

# మద్యం తాగిన యువకుడు మృతి

విశాలాంధ్ర-మదనపల్లె : మద్యం తాగి కోమాలోకి వెళ్లిన యువకుడు బుధవారం మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యుల కథనం మేరకు.. కురబలకోట మండలం, ఎరిమద్ది వారిపల్లెకు చెందిన ద్వారకనాథరెడ్డి (28) ఆటో నడుపుతూ జీవనం చేసేవాడు. సోమవారం అతిగా మద్యం తాగి కొండ ప్రాంతంలో పడుకున్నాడు. అక్కడ చీమలు శరీర భాగాలను బాగా గాయపర్చాయి. దీంతో అతను స్పృహ లేకుండా పడిపోయాడు. మంగళవారం సాయంత్రం పశువుల కాపర్లు గమనించి బాధితుడి కుటుంబీకులకు సమాచారం అందించారు. వారు వెంటనే మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతి రుయా కు రెఫర్ చేశారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. ద్వారకనాథ రెడ్డి మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## ప్రేమను అంగీకరించ లేదని విషం తాగిన యువతి

విశాలాంధ్ర-మదనపల్లె : ప్రేమించి పెళ్లి చేసుకోవాలను కుంటున్న తమను పెద్దలు విడదీస్తున్నారని ఓ యువతి ఎలుకల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. ఒకటవ పట్టణ పోలీసుల కథనం మేరకు.. మదనపల్లె బెంగళూరు రోడ్డు, నక్కలదిన్నెలో ఉండే నగీన(22) మదనపల్లె రీడింగ్ రూమ్ వీధిలో ఓ బట్టల షాపులో పనిచేస్తోంది. తనతో పాటు పనిచేసే అబ్దుల్ రజాక్ ప్రేమించు కుంటున్నారు. వీరి పెళ్లికి రజాక్ మామ సయ్యద్ షావలి అడ్డుపడి మందిలో అసభ్యకరంగా మాట్లాడి పరువు తీశాడు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన యువతి ఎలుకల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. గమనించిన కుటుంబీకులు బాధితురాలిని మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు యువతి పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతి రుయా కు రెఫర్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు

విశాలాంధ్ర - బద్వేలు : మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రుల పైన చర్యలు తీసుకుంటామని బుధవారం సాయంత్రం నాలుగు రోడ్ల కుడలిలో వాహనాల తనిఖీ చేపట్టిన అర్బన్ సీఐ రాజగోపాల్, ఎస్సై సత్యనారాయణ తెలిపారు, వాహనదారులు ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని అలా ఇవ్వడం వలన తెలిసి తెలియని వయస్సులో అనేక ప్రమాదాలకు దారి తీస్తుందన్నారు, రోడ్ల పైన వాహనాలు ఎక్కడ పడితే అక్కడ ఆపి ట్రాఫిక్ అంతరానికి పాల్పడితే వారికి జరిమానా తప్పదు అన్నారు, అనంతరం వాహనాల తనిఖీలో పలువురికి పలు రకాల సలహాలు సూచనలు ఇచ్చారు.

## అభివృద్ధి చేయలేదని ఒప్పుకున్న వైసీపీ నాయకులు

**విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :** జిల్లా అభివృద్ధిపై సమీక్ష సమావేశంలో వైసిపి నాయకులు మేమేమి జిల్లా అభివృద్ధి చేయలేదని ఒప్పుకున్నారని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డప్ప గారి శ్రీనివాసుల రెడ్డి అన్నారు బుధవారం గాయత్రి టవర్లో ఏర్పాటుచేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. జిల్లా ప్రజల ఓట్లు వేయించుకున్న వైసీపీ ప్రభుత్వం ఓటర్లను నట్టేట ముంచిందన్నారు. కడప జిల్లా పై సమీక్ష జరుగుతుంటే పులివెందుల ఎమ్మెల్యే కానీ ఎంపీ కానీ హాజరు కాలేదన్నారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో ఐటీ క్యారీడర్ను ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంత్రి లోకేష్ లు నిరంతరం కష్టపడుతున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో కడప జిల్లాను అన్ని విధాల అభివృద్ధి చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వంలో అస్తవ్యస్తమైన పరిపాలన సక్రమంగా చేయడానికి ప్రయత్నిస్తుంటే తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడి న నాలుగు నెలలు అయిందని జగన్మోహన్ రెడ్డి రాష్ట్రపతి పాలన పెట్టాలనడం విడ్డూరంగా ఉందన్నారు. సూపర్ సిక్స్ లో భాగంగా ఇప్పటికే పెన్షన్, మహిళలకు సంవత్సరానికి మూడు సిలిండర్లు అందించడం జరిగిందన్నారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు ఇవ్వనున్నట్లు తెలిపారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ కేంద్రం సాయం లేకుంటే ఇంకా ఇబ్బంది పడే వాళ్ళమని అన్నారు.

## సుధీర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :** కడప జిల్లా, తొండూరు మండలం, తాండూరు గ్రామ సమవాలయం నందు వెల్ఫేర్, ఎడ్యుకేషనల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న సుధీర్ మృతి చెందడం దురదృష్టకరమని గ్రామ వార్డు సచివాలయం ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు హీరామయ్య, ప్రధాన కార్యదర్శి మునీంద్రారెడ్డి ,ఫెడరేషన్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుధీర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## .. వ్యక్తి దారుణహత్య

**(మొదటి పేజీ తరువాయి)** గల మోటర్ సైకిల్ ను పోలీసులు గుర్తించారు. మృతుడు పశ్చిమగోదావరి జిల్లా పెనమండ మండలం బొక్కావారిపాలెం కు చెందిన వాడిగా పోలీసులు గుర్తించారు.ఇతడు జీవనోపాధి కోసం గల్ఫ్ దేశం మస్కట్ కు వెళ్లి అక్కడ బాలిరెడ్డిపల్లి ఎరియాకు చెందిన ఓ అమ్మాయితో పరిచయం ఏర్పడి మస్కట్ నుంచి ఇద్దరు కోడూరు ప్రాంతానికి వచ్చారు.10 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలోనే ఉన్నారని పోలీసులు గుర్తించారు. జరిగిన హత్యపై లోతుగా దర్యాప్తు ప్రారంభించారు. హెడ్ కానిస్టేబుల్స్ పుష్పరాజ్, రాజేంద్ర, బాబురెడ్డి, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## .. శుభపరిణామం

**(మొదటి పేజీ తరువాయి)** పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి నేతలు క్రీసెంట్ జిలానీబాష, గోవర్ధన్‌రెడ్డి, దుర్గాప్రసాద్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మసాపేట శివ, 26వ డివిజన్ ఇంచార్జ్ చావాలముడి శంకర్, నాయకులు జయ కుమార్, వెంకటేష్, నరసింహ, అమ్మనులా, సుజ్జత్, ఆనంద రావు, విశ్వనాథ్,ఇఫ్రాన్, బక్కచిన్న, ప్రతాప్, జెకె యూత్ ఖాదర్ బాషా, మౌనిక, సునీత, ప్రవతి పాల్గొన్నారు.

# బాలికలకు అత్యంత భద్రత కల్పించాలి: ఎమ్మెల్యే

**విశాలాంధ్ర - రైల్వేకోడూరు :** నియోజకవర్గం పుల్లంపేట మండలంలోని ప్రభుత్వ కస్తూరిబా బాలికల జూనియర్ కళాశాలలో,ఎపి మోడల్ స్కూల్ లో, రైల్వేకోడూరు మండలం అనంతరాజుపేట గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్టీ మిని బాలికల గురుకుల పాఠశాలలో చదువుతున్న బాలికలకు అత్యంత భద్రత కల్పించి సొంత బిడ్డ లా చూసుకోవాలని ఎమ్మెల్యే అరవ శ్రీధర్, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి, జనసేనపార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర సంబంధిత ప్రిన్సిపాల్ కు సూచించారు. బుధవారం కస్తూరిబా బాలికల జూనియర్ కళాశాలను,ఎపి మోడల్ స్కూల్ ను, ఎస్టీ మిని గురుకుల పాఠశాల ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికల భద్రత పట్ల నిర్లక్ష్యం చేస్తే సంబంధిత ప్రిన్సిపాల్ పైన, ఉపాధ్యాయ సిబ్బంది పైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ దృష్టికి, అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ దృష్టికి, జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకుపోతామన్నారు. బాలికల చదువుతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నారు. వర్షాలు కురుస్తున్నందున వాతావరణంలో వచ్చే మార్పుల వలన విషజ్వరాలు సోకే ప్రమాదం ఉందన్నారు. అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. చదువుకునే బాలికల చేత పనులు చేయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ మెను ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని బాలికలను అడిగి తెలుసుకున్నారు. వారి చదువులపై ఆరా తీశారు.కళాశాలలో, హైస్కూల్, గురుకుల పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి సూచించారు. తరగతి గదులను, వంట గదులను టాయ్ లెట్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం వంటల పరిశుభ్రతపై క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కల్లా చలపతి, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, సింగమాల మల్లిఖార్జున రెడ్డి, గునిపాటి చెన్నరాయుడు, వేమన సుబ్రమణ్యం నాయుడు, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు పేదలకు దక్కేవరకు పోరాటం : సీపీఐ

**విశాలాంధ్ర-కడప రూరల్ :** అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములు పేదలకు దక్కేంతవరకు పోరాటం సాగిస్తామని అందుకోసం ఈనెల 11వ తేదీన కడప ఆర్డీవో కార్యాలయం వద్ద జరిగే ఆందోళనకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి చంద్రశేఖర్ దళితక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి కే మునయ్య గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్ లు పిలుపునిచ్చారు. బుధవారం నాడు చెన్నూరు మండలంలోని శేష గారి పల్లి చెన్నూరు చిన్న మాసిపల్లి తదితర గ్రామాల్లో 11వ తేదీ ఆర్డీవో కార్యాలయం వద్ద జరిగే ధర్నా కరపత్రాలను విడుదల చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు ఎన్నికల ముందు అర్హులైన పేదలకు సాగు భూమి, ఇంటి స్థలాలిస్తామంటూ ఊకదంపుడు ఉపన్యాసాలిచ్చి ఓట్లు పొంది అధికారంలోకి రాగానే విస్మరించడం పరిపాటిగా మారిందని పేదవాడికి రెండెకరాల సాగభూమి, 3 సెంట్ల ఇంటి స్థలం ఇవ్వడానికి నిరాకరిస్తున్న అధికారులు అధికార పార్టీ నేతల మాటున డికెటి మాఫియాకు విలువైన ప్రభుత్వ వంక, వాగు, చెరువు, రస్తా, ఆసైన్డ్, దేవాదాయ, ఈనాం, వక్స్ భూములను కట్టబెట్టి కబ్జాదారులకు కొమ్ము కాస్తున్నారన్నారు. గతంలో పోరాడి సాధించుకున్న ల్యాండ్ సీలింగ్ యాక్ట్ అడుగడుగునా ఉల్లంఘించబడుతోంది. గత ప్రభుత్వంలో తీసు వచ్చిన రీ సర్వే, 22ఎ చట్ట సవరణ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అమలయితే ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ, వ్యవసాయ కూలీల చేతిలో ఉన్న భూములు కోల్పోయి ఒక్క ఎకరా భూమి కూడా మిగలదని అన్నారు.ఆర్థిక, రాజకీయ, సామాజిక వివక్షతకు గురవుతున్న వర్గాలకు జీవితంలో స్వంత ఇండ్లు, సాగుభూమి సాధించి ఆత్మగౌరవంతో జీవించాలన్న లక్ష్యం నెరవేరడంలేదుని గత వైయస్ఆర్ పాలనలో ఆరు విడతల భూ పంపిణీలో కూడా భూమి దక్కని వారు 15 సంవత్సరాలుగా అధికారులు, పాలక వర్గాల చుట్టూ తిరుగుతున్నారు. కానీ అసైన్మెంట్ కమిటీ నిర్వహించి అర్హులైన పేదలకు భూ పంపిణీ జరగపోవడం విచారకరమన్నారు.

ఈ నేపథ్యంలో అర్హులైన పేదలకు సాగుభూమి, ఇంటి స్థలం సాధనే లక్ష్యంగా కడప, కమలాపురం నియోజవర్గాల ప్రజలు కడప ఆర్.డి.ఓ. కార్యాలయం వదకు నవంబర్ 11వ తేది సోమవారం జరిగే ఆందోళనకు వ్యక్తిగత అర్జీలను తీసుకుని పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## కలెక్టర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, రితీష్ రెడ్డి, రోశన్న

**విశాలాంధ్ర -బద్వేల్:** కడప జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన చెరుకూరి శ్రీధర్ ని టిడిపి బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మరియు బద్వేల్ టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త యువ నాయకుడు రితేష్ రెడ్డి తోపాటు కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోశన్న లు మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకేతో ఘనంగా సన్మానించడం జరిగింది . అనంతరం బద్వేలు సమస్యలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బద్వేల్ మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు వెంగల్రెడ్డి, గోపవరం జడ్పిటిసి జయరామి రెడ్డి అట్లూరు మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, బి కోడూరు మండల పార్టీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి,రమణారెడ్డి, రంతు, కళాశాల ఏవోసుధాకర్ రెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టిటిడి చైర్మన్‌ని కలిసిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా

**విశాలాంధ్ర-మదనపల్లె :** తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బి.ఆర్.నాయుడుని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా తిరుమలలో మర్యాద పూర్వకంగా కలిశారు. బుధవారం టిటిడి చైర్మనుగా బి.ఆర్. నాయుడు ప్రమాణ స్వీకారోత్సవానికి స్వయంగా హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆ కలియుగ దైవం శ్రీవారి ఆలయం చైర్మనుగా సరైన వ్యక్తిని సీఎం చంద్రబాబు నాయుడు నియమించారని, బి.ఆర్.నాయుడు ఆధ్వర్యంలో తిరుమల దేవస్థానం మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట తెలుగుదేశం నాయకులు షంషీర్, పెంచుపాడు స్వామి, రాటకొండ మధుబాబు, పూల మురళి తదితరులు ఉన్నారు.

## టిడిపి సభ్యత్వ నమోదుతో కార్యకర్తలకు భరోసా

**విశాలాంధ్ర- మదనపల్లె :** టిడిపి సభ్యత్వ నమోదుతో కార్యకర్తలకు భరోసా లభిస్తుందని 35వ వార్డు టిడిపి ఇంఛార్జ్ కురముట్ల నాగరాజు స్పష్టం చేశారు. బుధవారం కాట్లాటపల్లి రోడ్డు, ఆంజనేయ స్వామి ఆలయం వద్ద టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి సీనియర్ నాయకులు రామిశెట్టి నీలకంఠ, మోడెం సిద్ధప్ప, రామిశెట్టి కృష్ణ, ఉప్పు రామచంద్రలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కురముట్ల నాగరాజు మాట్లాడుతూ ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశాల మేరకు వార్డులో విస్తృతంగా సభ్యత్వ నమోదు చేపట్టామన్నారు. 2 వేల సభ్యత్వాలు లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఇప్పటికే 1500 సభ్యత్వాలు పూర్తిచేశామన్నారు. లక్ష్యానికి మించి సభ్యత్వాలను నమోదు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. రూ.100 చెల్లించి సభ్యత్వాన్ని తీసుకున్న ప్రతి ఒకరికి రూ.5 లక్షల వరకు ప్రమాద బీమా వర్తిస్తుందని తెలిపారు. సభ్యత్వ నమోదులో మదనపల్లిని అగ్రస్థానంలో నిలిపి ఎమ్మెల్యే జహాకి రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజేంద్ర, కె.దీపక్ కుమార్, తేజ, రాటకొండ శ్రీనివాసులు నాయుడు, మారుతీ నగర్, రాజా నగర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల జీవితాలకు అద్దంపట్టే లఘుచిత్రం కనువిప్పు

### 10న విజయోత్సవ వేడుకలు

**విశాలాంధ్ర-మదనపల్లె :** వయో వృద్ధుల జీవితాలకు అద్దం పట్టే లఘు చిత్రమే 'కనువిప్పు' అని చిత్ర నిర్మాత, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మునిగోపాల్ కృష్ణ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సీనియర్ సిటిజన్స్ కార్యాలయం లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వృద్ధాప్యంలో ఆర్థిక ఇబ్బందులు వయోవృద్ధులకు సమస్య కాకుండా లఘుచిత్రం ద్వారా రివర్స్ మార్ట్ గేజ్ స్కీం గురించి సరికొత్త సందేశం ఇచ్చిన కనువిప్పు చిత్ర విజయోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. అలాగే లఘు చిత్రం కథానాయకుడు డాక్టర్ గొల్లపూడి తిరుపతి రావు, చిత్రం కథానాయకురాలు రిటైర్డ్ జిల్లా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ధనలక్ష్మి, దర్శకులు రాజా అశ్వర్థ, కథా రచయిత టి.ఎస్.ఏ కృష్ణమూర్తి, రాజ గోపాల్ మరియు చిత్రం నటీనటులు,సాంకేతిక సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఈ చిత్రం విడుదల చేసిన 12 రోజుల్లోపే 15 దేశాల్లోను, ఆల్ ఇండియా మరియు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణా రాష్ట్రాల్లో 14 వేల మందికిపైగా వీక్షించడం హృషనీయమని నిర్మాత ఎన్.మునిగోపాల కృష్ణ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇందులో బాగంగా ఈనెల 10వ తేదిన స్థానిక జి.ఆర్.టి హైస్కూల్ నందు విజయోత్సవ వేడుకలు నిర్వహించి కనువిప్పు లఘుచిత్రంలో భాగస్వాములైన నటీనటులను, సాంకేతిక సిబ్బందిని సన్మానిస్తామన్నారు. ఈ చిత్రాన్ని ఆదరించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు చెప్పారు. గొల్లపూడి తిరుపతిరావు మాట్లాడుతూ వయోవృద్ధులు వయోభారంతో ఉన్న సమయంలో ఆర్థిక ఇబ్బందులతో జీవన ప్రయాణం సాగిస్తుంటారని, అలాంటి వారికి ఈ కనువిప్పు లఘుచిత్రం గొప్ప సందేశం ఇచ్చి రివర్స్ మార్ట్ గేజ్ అనే స్కీం గురించి అవగాహన కల్పించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ చిత్రం వయోవృద్ధుల జీవితాలకు కనువిప్పు కలిగిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## బోధనా ఆసుపత్రిలోని ఔట్ సోర్సింగ్ వర్కర్స్‌ను ఆప్కాస్‌లో చేర్చాలి

### ఉద్యోగ భద్రత కల్పించి, పని గంటలు తగ్గించాలి -ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్, ఏఐటీయూసీ

**విశాలాంధ్ర-మదనపల్లె:** మదనపల్లి ప్రభుత్వ సర్వజన భోదనా ఆసుపత్రిలో పనిచేస్తున్న 57 మంది ఔట్ సోర్సింగ్ వర్కర్స్ ను తక్షణమే ఆప్కాస్ లో చేర్చాలని, వారిని పెండింగ్లో ఉన్న 8నెలల వేతనాలు తక్షణమే చెల్లించాలని ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సరోజా, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్ సోర్సింగ్ వర్కర్స్ తో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సరోజా, సాంబశివ మాట్లాడుతూ 2024 మార్చి నెల 13వ తేదీన మదనపల్లి ప్రభుత్వ సర్వజన భోదనా ఆసుపత్రిలో ఔట్ సోర్సింగ్ గా జాయిన్ అయి విదులు నిర్వహిస్తున్న ఔట్ సోర్సింగ్ వర్కర్స్ ను జాయిన్ అయి 8నెలల కావస్తున్నా నేటికీ వారిని ఆప్కాస్ లో చేర్చకుండా, వేతనాలు చెల్లించకుండా పని చేయించుకోవడం వారి శ్రమను దోచుకోవడమే అన్నారు. మార్చి 2024 లో కాంట్రాక్టు పద్ధతిలో జాయిన్ అయిన వారికి ప్రతి నెలా వేతనాలు చెల్లిస్తున్నారని, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ కు ఎందుకు జీతాలు చెల్లించకుండా వారిని మోసం చేస్తున్నారని ఆసుపత్రి సంబంధిత ఉన్నతాధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఔట్ సోర్సింగ్ వర్కర్స్ ను ఆప్కాస్ లో చేర్చి, వారిని వేతనాలు చెల్లించేవరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆసుపత్రి వద్ద ఆందోళనలు చేపడతామన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఔట్ సోర్సింగ్ వర్కర్స్ కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కృష్ణప్ప, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు దేవా, భవణ నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మురళి, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ శ్రీనివాసులు , దాము, నవీన్, రాజేష్, పూర్ణిమ, అభిషేక్, సంపూర్ణ, సలీం, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు

## జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా పాలకుంట శ్రీనివాసులు

**విశాలాంధ్ర- పీలేరు :** అన్నమయ్య జిల్లా ఎస్సీ ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీలో పీలేరుకు చెందిన దళితనేత పాలకుంట శ్రీనివాసులుకు చోటు దక్కింది. దీనికి సంబందించి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి గారు జారీచేసిన ఉత్తర్వులను పాలకుంట శ్రీనివాసులు నేడు పోస్టు ద్వారా అందుకున్నారు.లి గత పదిహేను ఏళ్లుగా పాలకుంట శ్రీనివాసులు దళిత ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఆయన భారతీయ అంబేద్కర్ సేన (బాస్) సంస్థలో అన్నమయ్య జిల్లా కో కన్వీనర్ గా పనిచేస్తున్నారు. ఇతను ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యల పరిస్కారం కోసం తీవ్రంగా కృషి చేసి, అనేక సమస్యల పరిష్కారానికి దోహదం చేశారు. మండల స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా, పీలేరు నియోజకవర్గంలోని పీలేరు, కలకడ, కలికిరి, వాల్మీకిపురం, గుర్రంకొండ మండలాల్లో పాలకుంట శ్రీనివాసులు అందించిన ఉత్తమ సేవలను గుర్తించి, ఇటీవల ఏర్పాటు చేసిన జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీలో సభ్యుడిగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఉత్తర్వులు జారీ చేశారు. లిఈసందర్భంగా పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూ బాస్ సంస్థలో తనకు సముచిత స్థానం కల్పించి తద్వారా జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా ఎంపిక కావడానికి కృషిచేసిన భారతీయ అంబేద్కర్ సేన వ్యవస్థాపకులు పి.టి.యం. శివప్రసాద్ కు మరియు తన నియామకానికి సహకరించిన శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి, డివియంసి లో తనకు చోటు కల్పించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.లి తనకు లభించిన ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి అవిశ్రాంతంగా పని చేస్తానని చెప్పారు.దళితనేతల హర్షం డివియంసి సభ్యుడిగా పాలకుంట శ్రీనివాసులు నియామకంపై పలువురు దళిత నేతలు హర్షం ప్రకటించి, శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ప్రజాకవి పోతబోలు రెడ్డెప్ప, బాస్ స్టేట్ కన్వీనర్ ఉలగనాధన్ గణపతి, రాష్ట్ర కార్యదర్శులు కె.వి. రమణ, పల్లం తాతయ్య, జిల్లా కన్వీనర్ ముత్యాల మోహన్, జిల్లా నాయకులు ముల్లంగి కృష్ణయ్య, ఆరుమడకల నాగరాజ, సచిన్, సింగన్న, వీసీకే పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ యం. ప్రభు, బుద్ధ అంబేద్కర్ సమాజ్ ప్రతినిధులు డాక్టర్ సి. చంద్రయ్య, బురుజు లక్ష్మీనారాయణ, డాక్టర్ గంగాద్రి తదితరులు ఉన్నారు.

## రబీ టమాటకు వాతావరణ ఆధారిత క్రాప్ ఇన్సూరెన్స్

### జిల్లా ఉద్యాన అధికారి రవిచంద్రబాబు

**విశాలాంధ్ర- పీలేరు :** ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో వాయల్పాడు, కలికిరి, కలకడ, కేవీ పల్లి, గుర్రంకొండ, పీలేరు మండల ఉద్యాన, వ్యవసాయ సహాయకులకు స్థానిక కృషి విజ్ఞాన కేంద్రం కలికిరి నందు రబీ సీజన్ 2024 - 25 టమోటా పంట బీమాపై అవగాహన, శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన అధికారి రవిచంద్రబాబు మాట్లాడుతూ ఉద్యాన పంటలలో టమాట జిల్లాలో రెండవ ప్రధానమైన పంట రవి సీజన్లో టమాట సాధారణ విస్తీర్ణం 4000 ఎకరాలు అక్టోబర్ 15 నుండి డిసెంబర్ 15 వరకు నాటే టమాటా పంటలకు వాతావరణ పరిస్థితులలో మార్పులు వల్ల పంట నష్టం జరిగితే రైతులకు అండగా నిలవాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఈ రబీ సీజన్లో వాతావరణ ఆధారిత పంటల బీమా పథకాన్ని ప్రవేశపెట్టింది. కావున రైతులందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లాకు ఇఫ్కో టోక్యో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీని ఎంపిక చేశారన్నారు రబి సీజన్లో అంటే అక్టోబర్ 15 నుండి డిసెంబర్ 15 వరకు పంట సాగు చేసిన రైతులు ఎకరానికి 1600 చొప్పున ప్రీమియం చెల్లించినచో 32000 రూపాయల పంట నష్టపరిహార బీమాను పొందవచ్చని తెలియజేశారు. టమాటా పంటపై బ్యాంకులో పంట రుణం తీసుకున్న రైతులు బ్యాంకులో అంగీకార పత్రాన్ని ఇచ్చినట్లయితే పంట రుణం నుండి బ్యాంకు నేరుగా భీమా ప్రీమియంను చెల్లించుకుంటుంది. అలాగే పంట రుణం తీసుకొని రైతులు నేరుగా స్వచ్ఛందంగా కానీ లేదా కామన్ సర్వీస్ సెంటర్ లో కానీ లేదా మీ గ్రామ సచివాలయ పరిధిలోని రైతు సేవా కేంద్రం లో కానీ మీ యొక్క భూమి 1బి, ఆధార్, బ్యాంక్ అకౌంట్, పంట ధ్రువీకరణ పత్రం సమర్పించి నమోదు చేసుకోవచ్చని తెలియజేశారు. మరిన్ని వివరాలకు ఇఫ్యూ టోక్యో జిల్లా కోఆర్డినేటర్ నీ కానీ లేదా మీ గ్రామ సచివాలయ సిబ్బందిని గాని సంప్రదించవలెనని తెలియజేశారు. కేవీక్ ప్రోగ్రాము కోఆర్డినేటర్ మంజులా మాట్లాడుతూ ప్రస్తుత పరిస్తుతుల్లో ఖర్చు తగ్గించి అధిక ఆదాయాన్ని పెంచేందుకు చేపట్టవలసిన పద్ధతులైన పచ్చిరోట్ట ఎరువుల వాడకం, పసుపు, బులుగు రంగు జిగురు అట్టలు అమర్చడం, పరిస్తుతులకి అనుకూలంగా అవసరమైన పురుగు, తెగుళ్ల యాజమాన్యం పాటించి విదంగా రైతులకి తెలియచేయాలనీ సూచించారు. అలాగే ఉద్యాన శాస్త్రవేత శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం మామిడి, టమాటో పంటలలో చేపట్టవలసిన కార్యక్ర మాలపై సిబందికి అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమం లో పీలేరు ఉద్యాన అధికారి సుకుమార్ రెడ్డి, వాయల్పాడు ఇంచార్జి ఉద్యాన అధికారి ఈశ్వరా ప్రసాద్ రెడ్డి, మరియు సిబంది పాల్గొన్నారు.

# ఎగ్జిబిషన్ నందు చైతన్య సంస్థ చిన్నారుల సందడి

## ఉచిత ప్రవేశాన్ని కల్పించిన ఎగ్జిబిషన్ యాజమాన్యం

**విశాలాంధ్ర-మదనపల్లె :** పట్టణంలోని దేవతా నగర్ నందు గల చైతన్య స్వచ్ఛంద సేవాసంస్థలో ఆశ్రయం పొందుతున్న 95 మంది చిన్నారులు మరియు సిబ్బంది బుధవారం లండన్ బ్రిడ్జ్ ఎగ్జిబిషన్ ను వీక్షించారు. లండన్ బ్రిడ్జ్ యాజమాన్యం చైతన్య చిన్నారులు, సిబ్బందికి ఉచిత ప్రవేశాన్ని కల్పించారు. ఎగ్జిబిషన్లోని కొలంబస్, బ్రేక్ డాన్స్, డ్రాగన్, త్రీడీ షో, ఏరోప్లేన్, బైక్, వాటర్ గేమ్స్, జాయింట్ వీల్ ఎక్కిన చిన్నారులు సందడి చేశారు. అనంతరం సంస్థ నిర్వాహకులు ఎంపీ ఆనందన్ మాట్లాడుతూ సంస్థలోని నిరాధారణకు గురైన చిన్నారులకు ఉచిత ఎగ్జిబిషన్ ప్రవేశం కల్పించిన లండన్ బ్రిడ్జ్ ఎగ్జిబిషన్ యాజమాన్యం,కో-ఆర్డినేటర్ కలకడ వేణుగోపాల్, తదితరులకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# అన్నమయ్య సర్కిల్‌కు మరమతులు చేయండి

**విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :** ఆర్టీసీ బస్సు అన్నమయ్య సర్కిల్ ను డామేజ్ చేసిన విషయం తెలుసుకున్న కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి బుధవారం మార్నింగ్ విజిట్ లో భాగంగా జర్నలిస్ట్ పార్క్, అన్నమయ్య సర్కిల్ ప్రాంతాలను ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. జర్నలిస్ట్ పార్క్‌లో జరిగిన పనుల నాణ్యతను పరిశీలించారు. పార్క్‌లో గ్రీనరీ సమకూర్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే పార్క్ మెయింటెనెన్స్ మరియు ప్రజలకు అందుబాటులో ఉంచే విధానాలపై అధికారులకు సూచనలు చేశారు. అన్నమయ్య సర్కిల్‌ను ఆర్టీసీ బస్సు యాక్సిడెంట్ కారణంగా వాటికి సంబంధించిన మరమ్మత్తులను తక్షణమే చేయించేందుకు ఆర్అండ్‌బి శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అక్కడ కొనసాగాల్సిన పలు పనులను త్వరగా పూర్తి చేసేలా ఇంజనీరింగ్ విభాగం అధికారులను కూడా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ మునిరత్నం , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ధనలక్ష్మి , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మల్లేశ్వర్ , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వేణుగోపాల్, నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.

# మదనపల్లెలో ప్రకాశం జిల్లా వాసి మృతి

**విశాలాంధ్ర-మదనపల్లె :** ప్రకాశం జిల్లా వాసి బుధవారం మదనపల్లెలో మృతి చెందాడు. టూ టౌన్ సీఐ కథనం మేరకు.. ప్రకాశం జిల్లా, సింగరాయ కొండలోని సెల్ టవర్ వీధిలో నివాసముండే షేక్ నజీర్ అహమ్మద్ (66) మదనపల్లె ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో చనిపోయి ఉండగా, సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు. మృతుని జేబులోని ఆధార్ కార్డు ఆధారంగా మృతుడిది ప్రకాశం జిల్లా, సింగరాయకొండ సెల్ టవర్ వీధిలో కాపురం ఉంటున్న షేక్ నజీర్ అహ్మద్‌గా గుర్తించి అక్కడి పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని స్థానిక జిల్లా ఆసుపత్రి మార్చురీకి తరలించారు. మృతుడి బంధువులు మదనపల్లె రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ని ఆశ్రయించి మృతదేహాన్ని తీసుకు వెళ్ళాలని తెలిపారు. ఇంకా ఏదైనా సమాచారం కావాలంటే 9440796741 నెంబర్ ను సంప్రదించాలని సీఐ తెలిపారు.

# షెడ్యూల్ కులాలను సామాజిక దృక్పథంతో కుల గణన చేపట్టాలి

**విశాలాంధ్ర- పీలేరు :** మాలల అభివృద్ధి కి, భవిష్యత్ తరాల శ్రేయస్సు కోరి ప్రభుత్వం కుల గనన చేపట్టాలని మాల మహానాడు ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు నక్కు వెంకటరమణ ఆధ్వర్యంలో పీలేరు మండల తహసీల్దార్ వినతిపత్రం ఇచ్చి ప్రభుత్వాన్ని కోరడమైనది. భారతదేశ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు కుల వర్గీకరణ నిమిత్తం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు జిల్లాలు, మండలాలు, గ్రామ పంచాయతీ వారీగా మాలల వర్గీకరణ చేపట్టాలి. మాలల భవిష్యత్ తరాల వారికి వర్గీకరణ ఎటువంటి అవరోధం కాకూడదు. వర్గీకరణ చేయడం వలన మాల, మాదిగ కులాలుగా పిలువబడే రెండు కులాలు వారు ఎవరికి వారు నష్టపోయామని బావన కలగ కుండా ఆయా రాష్ట్ర జిల్లాలు నియోజక వర్గాల వారీగా సామాజిక దృక్పధం తో ఆర్థిక వెనుకబాటుతనం తో కులగనన చేపట్టాలని ప్రభుత్వాన్ని ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రం నారాయణ నియోజక వర్గాల వారీగా నిష్పత్తి పాతం గా ప్రతేక బృందాలతో వర్గీకరణ కార్యక్రమం చేపట్టాలని ఐక్యవేదిక తరపున ప్రభుత్వాన్ని గుజ్జం నారాయణ డిమాండ్ చేసారు. ముఖ్యంగా విద్యావంతులు, నిరుద్యోగులు, ఉపాదికి నోచోకొని అనగారి వర్గాల అభివృద్ధిని ఆకాన్షించి తద్వారా భవిష్యత్ తరాల వారికి విద్య, ఉద్యగం, ఉపాధి మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు, మాకు కేటాయించిన ప్రత్యేక నిధులను, సరైన లబ్ధిదారులకు అందాలి. అనగారిన కులాలుగా పిలువబడే మాల, మాదిగలు అభిరుద్ధి కి నోచుకోని సంపన్న కులాలుగా చెప్పుకునే విధం గా అభిరుద్ధి చేయడానికి ప్రభుత్వాలు మేధావులు, రాజకీయ రంగాలు కలసి వర్గీకరణ రూప కల్పన చేయాలనీ ఐక్యవేదిక పీలేరు మండల తహసీల్దార్ వారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్య క్రమం లో రాయలసీమ రీజనల్ కన్వీనర్ చీకటిపల్లి రామాంజులు, జిల్లా గౌరవ సలహాదారులు గుండ్లూరు చేయరామచంద్రయ్య, మండల అధ్యక్షులు చీకటి పల్లి మల్లికార్జున, డివిజనల్ అధ్యక్షులు పల్లం నారాయణ , జిల్లా కార్యవర్గ సభ్యులు ఇరగన్న, మండల నాయకులు మురళి, గోపి, శివనందన్ తదితరులు పాల్గొన్నారు.

# మిట్స్‌లో నెట్, సెట్ పరీక్షలపై అవగాహన

**విశాలాంధ్ర-మదనపల్లె:** మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్, మదనపల్లె కళాశాల నందు ఎం.సి.ఏ విభాగము వారు విద్యార్థులకు నెట్ మరియు సెట్ పరీక్షలపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యకమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ఎస్. అహమ్మెద్ బాషా, సీఈఓ, ఎయిమ్ అకాడమీ లెర్నింగ్, కడప పాల్గొన్నారు. కార్యకమంలో ఆయన మాట్లాడుతూ నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ మరియు స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ పరీక్షల ప్రాముఖ్యత ని విద్యార్థులకు వివరించారు. ఈ పరీక్షలు విద్యార్థులకు వారి విద్యా మరియు వృత్తిపరమైన కెరీర్‌లను గణనీయంగా మెరుగుపరుస్తాయని అన్నారు. నెట్ మరియు సెట్ పరీక్షలు పరిశోధన మరియు అకాడెమియాలో వృత్తిని కొనసాగించడానికి ఆసక్తి ఉన్నవారికి అవసరమైన అర్హత మైలురాళ్ళుగా ఉపయోగపడతాయని, ఈ పరీక్షలను క్లియర్ చేయడం వల్ల భారతదేశంలోని విశ్వవిద్యాలయాలు మరియు కళాశాలల్లో లెక్చరర్‌షిప్ స్థానాలకు విద్యార్థులను అర్హులుగా చేయడమే కాకుండా యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ మరియు ఇతర నిధుల సంస్థల నుండి ఫెలోషిప్ గ్రాంట్‌లతో పరిశోధన అవకాశాలకు తలుపులు తెరుస్తుంది అని అన్నారు. నెట్ మరియు సెట్ సర్టిఫికేషన్‌లు విద్యార్థుల ప్రొఫైల్‌లను పెంచుతాయని, ఉద్యోగ విపణిలో వారిని మరింత పోటీతత్వంగా మార్చగలవని ఈ పరీక్షలలో రాణించడానికి అవసరమైన సిలబస్, అర్హత ప్రమాణాలు, పరీక్షల సరళి మరియు ప్రిపరేషన్ మెళకువలపై విద్యార్థులకు వివరించడం జరిగింది. నిర్మాణాత్మక అధ్యయన విధానాన్ని అవలంబించాలని మరియు రిఫరెన్స్ పుస్తకాలు, ఆన్‌లైన్ స్టడీ మెటీరియల్స్ మరియు మాక్ టెస్ట్‌లతో సహా అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించుకోవాలని వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ రామనాథన్, ఎం.సి.ఏ విభాగాధిపతి డాక్టర్ నవీన్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

# సకాలంలో పంటల భీమా చెల్లించండి

**విశాలాంధ్ర - కడప :** మండల వ్యవసాయ అధికారి గొల్లగూడూరు రైతు సేవ కేంద్రంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త శిల్ప కల, టెక్నికల్ వ్యవసాయ అధికారి నాగభూషణం రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వి. చెన్నారెడ్డి మాట్లాడుతూ ఈ రబి సీజన్ లో పంటల భీమా కి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం విధి విధానాలు ను ప్రకటించింది అని తెలిపారు. ఈ సీజన్ లో రైతులే ప్రీమియం అమౌంట్ ను మీ సేవ కేంద్రం లో కాని, గ్రామ సచివాలయం లో డిజిటల్ అసిస్టెంట్ దగ్గర కానీ కట్టాలన్నారు డిసెంబర్ 15 తేదీ లోపల కట్టాలన్నారు. రైతులు ఆర్ఎస్‌కె అసిస్టెంట్ ను సంప్రదించి పంట ధ్రువీకరణ పత్రం తీసుకొని భూమి పాసుబుక్, ఆధార్ కార్డు మరియు బ్యాంకు పాసుబుక్ ని తీసుకొని మీసేవ కేంద్రం లో సమర్పించి ప్రీమియం అమౌంట్ ను పే చేయాలన్నారు.రబీలో శనగ సాగులో నూతన యాజమాన్య పద్ధతులు పాటిస్తే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించవచ్చు అని తెలిపారు శనగ సాగులో ప్రధానంగా ఎండు తెగులు, వేరు కుళ్ళు తెగులు నివారణకు ఒక కేజీ విత్తనాలకు 8 గ్రాముల ట్రైకోడెర్మా విరిడితో విత్తన శుద్ధి చేయాలన్నారు. శనగపచ్చ పురుగు నివారణకు సమగ్ర సస్యరక్షణ పద్ధతులైన లోతు దిక్కులు, లింగాకర్షక బుట్టలు, అంతర పంటలు, పక్షిస్థావరాలు, వేపగింజలు కషాయము తో పిచికారి, వంటి పద్ధతులు పాటించి రసాయనిక పురుగు మందులు వాడాలి. శనగపచ్చ పురుగు లార్వా మొదటి రెండు దశలలో ఉంటే ఆసిఫేట్ ఒక లీటరు నీటికి రెండు గ్రాములు కలిపి పిచికారి చేయాలి మూడవ దశ, నాలుగవ దశ లలో ఉంటే ఏమమేక్టిన్ బెంజోయేట్ ఒక లీటరు నీటికి 0.3 గ్రాములు కలిపి పిచికారి చేయాలి లేదా నోవాల్యూరోన్ లీటరు నీటికి 1ఎంఎల్ కలిపి పిచికారి చేయాలి. అనంతరం క్షేత్ర సందర్శనలో భాగంగాశనగ పంటను పరిశీలించి ఆ పంటలో సమగ్ర సస్యరక్షణ పద్ధతులను వివరించారు. శిల్ప కళ మాట్లాడుతూ పత్తిలో గులాబీ రంగు పురుగు నివారణ పద్ధతులు తెలియజేసారు కార్యక్రమంలో వ్యవసాయ అసిస్టెంట్స్ ఏలీసా,నందిని,రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# సవాళ్లను అధిగమించడం, అవకాశాలను స్వీకరించడం నైపుణ్యం, అభివృద్ధికి దారులు

**విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :** కడప కె యస్ ఆర్ ఎం ఇంజనీరింగ్ కళాశాల లో రెడినేస్ టు ఇండస్ట్రీ ఎక్స్పోజర్ సెమినార్" బుధవారం కళాశాల ఆడిటోరియం లో 3 సంవత్సరం బిటెక్ విద్యార్థులకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టి సి ఎస్ గ్రూప్ ఏపీ, తెలంగాణ, రీజనల్ హెడ్ అక్కడమిక్ అలయన్స్ రిచర్డ్ కింగ్ చత్రగడ్డ , హాజరై వారు మాట్లాడుతూ ప్రపంచం నిరంతరం మారుతూనే ఉంది. ఈ మార్పులు వ్యాపారాలు, వ్యక్తులు మరియు సంస్థలకి అనేక సవాళ్లను కలిగిస్తాయన్నారు ఆర్థిక మార్పులు, సాంకేతిక అభివృద్ధులు, సామాజిక మార్పులు మొదలైనవి. అయితే, ఈ సవాళ్ల ద్వారా అనేక మంది అభివృద్ధికి, నైపుణ్యానికి మరియు పరివర్తనానికి అవకాశాలను కనుగొంటున్నారన్నారు.మార్పుకు అనుకూలంగా మారడం , " పరిశ్రమల్లో ప్రవేశించే ముందు కావల్సిన లైఫ్ స్కిల్స్ మరియు ప్రాజెక్టుల పనితీరు యువతకు కావల్సిన నైపుణ్య శక్తి గురించి వివరించారు. ఈ కార్యమంలో డీన్

ఇండస్ట్రీ రిలేషన్స్ ఎం. వేణు గోపాల్ మాట్లాడుతూ పరిశ్రమలో నైపుణ్యాల పరిరక్షణ, శక్తివంతమైన నెట్వర్కింగ్, మరియు కెరీర్ లక్ష్యాలను సాధించడంపై అవగాహన కల్పించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి , వైస్ ఛైర్మన్ కందుల మదన మోహన్ రెడ్డి , కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టీ.ఎన్ ప్రసాద్ , సీనియర్ ప్లేస్మెంట్ ఆఫీసర్ ఆర్ . నాగరాజు, ప్లేస్మెంట్ కోఆర్డినేటర్ సిద్ధిక్ , వివిధ డిపార్ట్మెంట్ కోఆర్డినేటర్స్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తిరుపాల్‌శెట్టి నేత్రదానం

**విశాలాంధ్ర - పులివెందుల:** పులివెందుల పట్టణం బాకరాపు రం వీధి లోని తల్లం తిరుపాలు శెట్టి (70 సంవత్సరాలు) నేత్రదానం చేశారు. ఆయన మరణించడంతో భార్య భ్రమ రాంబ, కుమారుడు పవన్ కుమార్, కోడలు లక్ష్మీ ప్రసన్న లు నేత్ర దానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజుకు సమాచారం ఇవ్వడంతో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతుని ఇంటికి వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపినట్లు రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి మరణానంతరం మట్టి లో కలిసి పోయే నేత్రాలు మట్టి పాలు కాకుండా కాపాడుకుని అంధత్వంతో బాధ పడుతున్న అంధులకు దానం చేసి అంధుల జీవితాలలో వెలుగులు నింపాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని, కావున మనిషి మరణించిన తరువాత నేత్రదానం చేయదలచిన వారు 9966509364 లేదా 7093204537 లకు సమాచారం ఇచ్చి నేత్రాలు దానం చేసి మరణం తరువాత కూడా జీవించేలా, అంధులకు ఈ ప్రపంచాన్ని చూపించే ఈ బృహత్కార్యం దేవుడు మనిషి జన్మ కు ఇచ్చిన గొప్ప అవకాశం గా భావించి ప్రతి ఒక్క కుటుంబం అందరహిత సమాజం నిర్మాణం లో భాగస్వాములు కావాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు కాంబోజి మహేష్, బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

## శిల్పారామం,ఉలిమెల్లలేక్‌లను సందర్శించిన సీఈఓ స్వామి నాయుడు

**విశాలాంధ్ర-పులివెందుల:** స్థానిక శిల్పారామం, ఉలిమెల్ల లేక్‌లను బుధవారం సాయంత్రం రాష్ట్ర శిల్పారామం నూతన సీఈఓ వి. స్వామి నాయుడు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పులివెందుల శిల్పారామం కార్యాల యంలో ఏఓ సుధాకర్, కార్యాలయ సిబ్బంది, ఫీల్డ్ సిబ్బంది తో పలు అంశాలపై మాట్లాడారు. శిల్పారామం, ఉలిమెల్ల లేక్ అభివృద్ధికి అవసరమైన అనుమతుల కోసం వెంటనే నివేదిక ఇవ్వాలని తెలిపారు. బోటింగ్ పాండ్ లో బోటు షికారు చేసే వారు తప్పక లైఫ్ జాకెట్లు దరించేలా చూడాల న్నారు. శిల్పారామం, ఉలిమెల్ల లేక్ లో పరిశుభ్రతకు ప్రాధా న్యత ఇవ్వాలని ఆయన సూసించారు. రాష్ట్రం లో అన్ని శిల్పారామంలో కూడా ఇవే నిబంధనలు వర్తింప చేస్తున్నటు తెలిపారు. కార్యక్రమంలో శిల్పారామం ఏఓ సుధాకర్, ఏఈ వెంకట సుబ్బయ్య, ఫీల్డ్ సూపర్వైజర్లు ఇస్మాయిల్, సుబ్బారావు, వరప్రసాద్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన రాష్ట్ర స్థాయి బాల్ బ్యాట్మెంటన్ పోటీలు

**విశాలాంధ్ర -బి.కొత్తకోట:** రాష్ట్రస్థాయి 68వ అండర్ బాల్ బ్యాట్మెంటన్ పోటీలు బుధవారం తంబళ్లపల్లి టిడిపి ఇన్చార్జి జయ చంద్రారెడ్డి బాల్ బ్యాడ్మింటన్ క్రీడ ను ఆడి ఘనంగా ప్రారంభించారు మరియు జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన దాసిరిపల్లి కల్పనా రెడ్డి రెండు రోజులు జరుగు ఈ పోటీలు బాలురు బాలికల విభాగంలో రాష్ట్రంలోని ఉమ్మడి 13 జిల్లాల నుంచి 250 మంది క్రీడాకారులు పాల్గొన్నారు ఈ పోటీలు మొట్టమొదటి సారిగా ఇందులో తంబళ్లపల్లి నియోజకవర్గం మొలకలచెరువులో జరగడం విశేషం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలు మన నియోజకవర్గంలో జరగడం సంతోషంగా ఉందన్నారు ప్రతి విద్యార్థి చదువుతో పాటు ఆటల పోటీల్లో కూడా ప్రావీణ్యం సాధించాలని ఆయన క్రీడాకారులకు సూచించారు రాష్ట్ర ప్రభుత్వం క్రీడలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుందని తెలిపారు. ఈ పోటీల్లో గెలిచిన బాలురు బాలికల జిల్లా జట్టుకు మూడు లక్షలు నగదు బహుమతితో పాటు మెమెంటు అందిస్తామని ఆయన అన్నారు గేమ్స్ ఫెడరేషన్ అభ్యర్థుల మేరకు పోటీలో పాల్గొనే ఉమ్మడి 13 జిల్లాల క్రీడాకారులకు సిబ్బందికి భోజన వసతి మెమెంటులు స్టేజ్ ఏర్పాటు తదితర ఖర్చులను తానే భరిస్తున్నానని ఆయన తెలిపారు రాష్ట్రస్థాయిపోటీలు మొట్టమొదటిసారిగా తంబళ్లపల్లె నియోజకవర్గం మొలకల చెరువు లో ప్రారంభించి వారికి అన్ని తానే చూస్తున్న టిడిపి ఇన్చార్జి జయ చంద్రారెడ్డికి క్రీడాకారులు అధికారులు ప్రజలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాహశల్దార్ ప్రదీప్ కుమార్ఎంపీడీవో హరి నారాయణ సీఐ రాజా రమేష్ ఎస్సై గాయత్రి సెక్రటరీ వసంత టిడిపి నాయకులు గుత్తికొండ త్యాగరాజు కెవి రమణ సురేష్ లోకనాథ్ రెడ్డి శివరామిరెడ్డి ఓబులేసు ఆదినారాయణ రామచంద్ర తంబళ్లపల్లి టిడిపి కన్వీనర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి త్రిపుల్ జంప్ పోటీలకు వెంకటతరుణ్ ఎంపిక

**విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ :** మండల పరిధిలోని వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న గంప వెంకట తరుణ్ జాతీయ స్థాయి త్రిపుల్ జంప్ పోటీలకు ఎన్నికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.బాల అంకిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో విద్యార్థి జాతీయ స్థాయిలో ఎన్నికయ్యేందుకు కృషిచేసిన వ్యాయామ ఉపాధ్యాయుడు సి.రామకృష్ణను మండల స్థాయి నుంచి అంచలంచలుగా ప్రతిభను ప్రదర్శిస్తూ జాతీయ స్థాయికి ఎన్నికైన పదవ తరగతి విద్యార్థి గంప తరుణ్‌ను పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందిస్తూ జాతీయస్థాయిలో కూడా ప్రతిభ కనబరచాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు దయాబిక్షం, వ్యాయామ ఉపాధ్యాయుడు రామకృష్ణ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 8న ప్రజా సంఘాల సమావేశం విజయవంతం చేద్దాం

**విశాలాంధ్ర-గాలివీడు:** దేశంలో మోడీ,రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాలు అవలంబిస్తున్న రైతు, కార్మిక, ప్రజా సమస్యల వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నవంబర్ 26వ తేదీన దేశ వ్యాప్తంగా నిరసనలు విజయవంతం చేయాలని కోరుతూ ఈనెల 8వ తేదీన రాయచోటి లో రైతు, కార్మిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమావేశాన్ని విజయవంతం చేద్దామని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగి మళ్ళ రంగారెడ్డి కోరారు. ఆ మేరకు బుధవారం గాలివీడులో రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజేపి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 26న అర్జీలతో కూడిన హెచ్చరికలు జారీ చేయాలని రైతు, కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని తెలిపారు మూడోసారి అధికారం చేపట్టిన బిజెపి ప్రభుత్వం తన విధానాలను ఏమాత్రం మార్చుకోలేదన్నారు. వేశంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడం లేదని, ఏడాది పాటు రైతుల ఉద్యమం సందర్భంగా ఇచ్చిన హామీలను నేటికీ అమలు చేయలేదని అన్నారు. రైతులు పండిస్తున్న అన్ని పంటలకూ కనీస మద్దతు ధర చెల్లించాలని, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని దిమాండ్ చేశారు. రైతులు, కౌలు రైతులకు ఒక్కసారైనా రుణమాఫీ చేయాలని కోరినా పట్టించుకోకుండా, కార్పొరేట్ సంస్థలకు మాత్రం భారీ మొత్తంలో రూ.14.65 లక్షల కోట్లు రుణమాఫీ చేసిందన్నారు. కేరళలో అమలవుతున్న వంట రుణ ఉపశమన చట్టాన్ని దేశ వ్యాప్తంగా అమలు వేయాలని కోరారు. ఈకార్యక్రమంలో పలు ప్రజాసంఘ నాయకులు పాల్గొన్నారు.

## వ్యక్తిత్వ వికాస్‌పై శిక్షణ

**విశాలాంధ్ర-పులివెందుల:** తెలంగాణ రాష్ట్రం నాగర్ కర్నూల్ నందు ఐక్య సమాజ సంస్థ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస శిక్షణ యువత భవిత బాధ్యత అనే అంశాలపై నాగర్ కర్నూల్ లోని ఇంటర్మీడియట్ విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షులు పైడిపల్లి కిశోర్ తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కర్ణాటక రిటైర్డ్ డీజీపీ పుట్టపాగ రవీంద్రనాథ్ పాల్గొన్నారన్నారు. వారికి పుష్పగుచ్చాన్ని కార్యక్రమాన్ని స్వాగతించినట్లు కిశోర్ వెల్లడించారు. కార్యక్రమంలో బహుజన టైమ్స్ మేనేజింగ్ డైరెక్టర్ దుర్గాప్రసాద్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి క్రియాశీలక సభ్యత్వాలు

**విశాలాంధ్ర -సుండుపల్లె:** రాజంపేట పార్లమెంటు బిజెపి కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్ చేతులమీదుగా మండల బీజేపీ నాయకులు రాజంపేట బిజెపి అసెంబ్లీ కన్వీనర్ రామ జగదీష్ క్రియాశీలక సభ్యత్వం తోపాటు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సుబ్బరాజు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు సుబ్బరామ రాజు, సీనియర్ నాయకులు సత్యంనాయుడులు క్రియాశీలక సభ్యత్వాలు తీసుకోవడం జరిగిందన్నారు,ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్ మాట్లాడుతూ సుండుపల్లె మండలన్ని బీజేపీ నాయకులు కార్యకర్తలు ఆదర్శంగా తీసుకొని త్వరితగతిన క్రియాశీలక సభ్యులను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ మోర్చా ఉపాధ్యక్షుడు షబ్బీర్ అహ్మద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుబ్బరాయుడు, బిజెపి నాయకులు రమణయ్య, రామక్రిష్ణా, తోట శ్రీనివాసులు మహిళ మీర్చా నాయకులు అమ్రుతవల్లి తదితరులు పాల్గొన్నారు.

# తగ్గిన మొలకశాతం

## లబోదిబోమంటున్న రైతులు — కంగారొద్దంటున్న వ్యవసాయ అధికారులు

**విశాలాంధ్ర-యర్రగుంట్ల :** మండల పరిధిలోని పలు గ్రామాలలో రబీ సీజన్‌లో రైతులు సాగుచేసిన బుడ్డశనగ మొలకెత్త కపోవడంతో సదరు రైతులు లబోదిబోమంటు న్నారు. ప్రభుత్వం సబ్సిడీ ధరపై సరఫరా చేసిన శనగ విత్తనాలను సాగుచేసిన రైతులు అవి మొలకెత్తకపోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సహజంగా విత్తనం వేసిన ఏడు రోజులకు మొలక కనిపిస్తుంది. అయితే ప్రభుత్వం సరఫరా చేసిన శనగ విత్తనాలను సాగుచేసిన కర్షకుల పొలాల్లో అవి ఏడు రోజులు దాటినా భూమిపై మొలకలు కనిపించకపోవడంతో రైతులు వాపోతున్నారు. రైతుల వద్ద శనగలు కొనుగోలు చేసి సాగుచేసిన వారి పొలాలు మొలకల తో దర్శనం ఇస్తున్నాయని సదరు రైతులు గుర్తుచేస్తున్నారు. ప్రభుత్వం సబ్సిడీ ధరపై అందించిన విత్తనాలను సాగుచేసి నిలువునా మోసపోయామని రైతన్నలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. వ్యవసాయ అధికారులు రైతు లను వంచించారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**కంగారు పడాల్సిన అవసరం లేదు - ఏఓ శ్రీకాంత్‌రెడ్డి:** ప్రభుత్వం సరఫరా చేసిన విత్తనాలు శీతలగిడ్డంగుల్లో నిల్వ చేసి ఉన్న నేపథ్యం లో సహజం గానే ఇతరత్రా విత్తనాల కన్నా నాలుగు నుండి ఏడు రోజులు ఆలస్యంగా మొలకెత్తుతాయని మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్‌రెడ్డి వివరించారు. సదరు రైతులు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని తాము కూడా పొలాల్లో క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్నట్లు పేర్కొన్నారు. ఇప్పుడిప్పుడే భూమి నుండి మొలక బయటకు వచ్చేస్తోందని ఆయన గుర్తుచేశారు. రైతులకు ఎలాంటి సందేహాలు అవసరం లేదని ఆయన అన్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను

విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో కడప, అన్నమయ్య జిల్లాల్లో
దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను.
ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.

పనిచేయవలసిన మండలాలు :

కడపజిల్లా: కడప సిటీ, కమలాపురం, సి.కె. దిన్నె, వి.ఎన్.పల్లి, చక్రాయపేట, పెద్దముడియం, రాజుపాలెం, చాపాడు, పెండ్లిమర్రి, బి.కోడూరు, పులివెందుల రూరల్, లింగాల, జమ్మల మడుగు రూరల్, దువ్వూరు, సింహాద్రిపురం.

అన్నమయ్యజిల్లా: రాయచోటి రూరల్, పెనగలూరు, పుల్లంపేట, ఓబులవారిపల్లె, చిట్వేలు, రైల్వేకోడూరు రూరల్, చిన్నమండ్యం, కలకడ, కె.వి.పల్లి, కలికిరి, పిటియం, వాల్మీకిపురం, తంబళ్లపల్లి, కురబలకోట, మొలకలచెరువు, మదనపల్లి రూరల్, నిమ్మనపల్లి.

గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి

సంప్రదించవలసిన నెంబరు: 9985589444